# గ్రూప్‌1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తగు జాగ్రత్తలతో హాజరుకావాలి



16లో...

- కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 13, అక్టోబర్ 2022 16 పేజీలు

# మూగ జీవాలపై లంపీ వైరస్ దాడి

వ్యాప్తి చెందుతున్న లంపీ వైరస్

అవులు, ఎద్దులపైనే వైరస్ ప్రభావం

చికిత్స కోసం సంచార వాహనాలలో

మందులు లేని వైనం

అందోళన చెందుతున్న రైతులు

ఇతర రాష్ట్రాల నుండి పశువుల రాకపై

ప్రత్యేక దృష్టి

జాగ్రత్తలతోనే నివారణ సాధ్యం

ప్రభాతవార్త,ఖమ్మం (వైద్య విభాగం) : రైతులు వ్యవసాయంతో పాటు అవులు, గేదెలు పెంచుకుంటున్నారు. కొందరు పశువుల ఫాంలు పెట్టి జీవనోపాధి పొందుతున్న తరుణంలో అకస్మాత్తుగా అవులు, ఎద్దులు, లేగదూడలకు లంపీ స్కిన్ వ్యాధి సోకి మృత్యువాత పడుతుండడంతో రైతులు తీవ్ర అందోళన చెందుతున్నారు. పశువులకు ఈ ప్రాణాంతక వ్యాధి వల్ల పశు సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పశువులకు లంపీ స్కిన్ వైరస్ (ముద్ద శర్మ వ్యాధి)తో దేశ వ్యప్తంగా అందోళకు గురి చేస్తుంది. దీంతో రైతులు, పశువుల ఫాంములు నిర్వహించే వారు తీవ్ర అందోళకు గురవుతున్నారు.

## చర్మ వ్యాధితో పశువుల మృత్యువాత

కరోనా వ్యాప్తి మాదిరిగానే లంపీ వైరస్ ఒక పశువు నుంచి మరో పశువుకు వ్యాప్తి చెందుతుంది. ప్రధానంగా ఆవులకు, లేగ దూడలకు, ఎద్దులకు ఈ వైరస్ సోకుతుండడంతో అవి మృత్యువాత పడుతున్నాయి. ఈ వైరస్ దోమలు, ఈగలు, కందిరీగలు, పేల ద్వారా పశువులకు ముద్ద చర్మవ్యాధి వ్యాపిస్తోంది. అలాగే కలుషిత నీరు, ఆహారం ద్వారా కూడా వ్యాపించే అంకాశం ఎక్కువగా ఉంది.

**వ్యాధి వ్యాప్తి ఎలా చెందుతుంది...**

మొదటగా ముద్ద చర్మ వ్యాధి సోకిన

2 లో..



# ఎన్నో ఔషధ గుణాలకు నిలయం మధురాతి మధురం.. సీతాఫలం



ప్రభాతవార్త, ఇల్లందు : సీతాఫలం.. ఎంతో మధురం. సీజనల్‌గా దొరికే ఈ పండ్లను తెలంగాణ యాపిల్‌గా పిలుచు కుంటాం. ఏటా వర్షాకాలం ముగింపు నుంచి శీతాకాలంలో డిసెంబర్ వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. సీతాఫలంలో పుష్కలమైన పోషకాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు. గుట్టల ప్రాంతాల్లోని చెట్ల నుంచి రైతులు కూలీలు సేకరించి పట్టణాలలో విక్రయిస్తారు.

2లో...

ప్రారంభమైన సీజన్

జోరుగా కొనుగోళ్లు

ఊపందుకున్న వ్యాపారం

సీతాఫలాలతో ఉపాధి పొందుతున్న కూలీలు

# గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఈ నెల 16న నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌లను సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లుపై వీడియో కాన్ఫరేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రూప్ 1ప్రిలిమినరీ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3లక్షల 80వేలకు పైగా అభ్యర్థుల ధరఖాస్తు చేసుకున్నారని, ఈనెల 16న ప్రిలిమినరీ పరీఓలు నిర్వహించే



పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుదకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్‌లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్‌లను అదనపు కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామని ఆయన తెలిపారు.

2లో...



16లో...

# కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

విద్యాశాఖ జిల్లా సెక్టోరియల్ అధికారి సైదులు



8లో...

# క్రీడలు సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రు

## మూగ జీవాలపై లంపీ వైరస్ దాడి

(మొదటి పేజీ తరువాయి..)

పశువులలో జ్వారం, కళ్ల ముక్కునుంచి స్రావాలు కారుతాయి. పశువు మొత్తానికి శారీరం అంతా తీవ్రమైన దుద్దర్లు, పొక్కులు, మచ్చలు ఏర్పాడుతాయి. నోటిలో బొబ్బలు వస్తాయి, పాలు ఇచ్చే పశువులలో

పాల ఉత్పత్తి తగ్గి నీరసంగా ఉండి మృత్యువాత పడుతాయి, ఈ వైరస్ పై పాడి రైతులు, యజమానులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఉన్నత అధికారులు రైతులకు సూచిస్తున్నారు. సకాలంలో చికిత్స అందకుంటే పశువులు చనిపోయో ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. పశువులకు ఈ వ్యాది సోకిన 48 గంటలలో తల, మెడ, పొదుగు, జననేంద్రియాలపై దుద్దర్లు ఏర్పాడుతాయి. ఈ గడ్డలు పగిలి ద్రవం కారి అప్రదేశంలో చర్మం ఊడి పోదుంది. గడ్డలు పగిలినపుడు సరైన జాగ్రత్తలు తీసుకోక పోతే వ్యాది మరింత తీవ్రమ వుతుంది. రైతులు ఎప్పటికప్పుడు పశువులను కనిపెడుతూ ఉండాలీ. ఏమాత్రం లక్షణాలు కనిపించిన సమీప పశువైద్య కేంద్రాలకు తెలియ జేయాలి. ఒక పశువునుండి మరో పశువుకు వ్యాది వ్యాపిస్తుండడంతో వ్యాది పోకిన పశువును వేరు చేసి దూరంగా ఉంచాలి. ఎలా అంటే వ్యాది పోకిన పశువును తాకినదోమలు కందిరీగలు, ఇతర వ్యాప్తి కారకాలు, ఇతర పశువులకు చేరనంత దూరంగా ఐసోలేషన్ చేయాలి. తద్వారా వ్యాది వ్యాప్తిని అరికట్ట వచ్చు.

**పాలపై ఎఫెక్ట్..**

పశువులు వైరస్ బారిన పడుతున్న నేపథ్యంలో వ్యాదిని అరికట్టక పోతే పాల దిగుబడిపై ఎఫేక్ట్ పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో పాటు పశువులకు వ్యాది నివారణ కోసం మందులు ఇంజక్సన్లు ఇస్తుండడంతో వాటినుంచి వచ్చే పాలను వినియోగిస్తున్న ప్రజల పైన ఎఫేక్ట్ ఉండే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**రైతులు మందు జాగ్రత్తలు..**

రైతులు పశువులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పశువులలో ఏమైన మార్పులు ఉన్నచో వెంటనే వైద్య చికిత్సలు అందించాలి. వ్యాది సోకిల రెండు నుండి మూడు వారాలలో తగ్గె అవకాశం ఉందని వ్యాది ముదిరితే పశువులు మృత్యువాత పడేఅవకాశాలు ఉన్నాయి.

**పశువుల రావణాపై చర్యలు తీసుకోవాలి..**

లంపీ స్కిన్ నియంత్రణ కోసం రైతులు, వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి ప్రస్తుతం పశువులను కోనుగోలు చేయరాదు. అలా చేస్తే వ్యాది తీవ్రంగా వ్యాపించే ప్రమాదం ఉంటుంది. కోద్ది రోజులు అవులను కోనుగోలు చేయక పోవడమే మంచిది.

కొన్ని గ్రామాలలో రైతులు పశువులకు అనారోగ్యంగా ఉన్నదని తెలిపితే స్బిబ్బంది కొరత కారణంతో వెల్లడంలేదు. కొన్ని మండలాలలో వైద్యులు సక్రమంగా పనిచేస్తుండగా ఇంచార్చిలుగా వ్యవహస్తున్న ప్రాంతాలలో సమయాభావం వలన వెల్లలేక పశువలకు చికిత్సలు చేయక పోవడంతో అవి మృత్యువాత పడుతున్నాయి. దీంతో రైతులు అర్థికంగా నష్టపోతున్నామని తీవ్ర అందోళన చెందుతున్నారు.

## జలగలంచ రోడ్డుకు జ్వరమొచ్చిందా ..?



**జలగలంఛ నుండి మొండ్యాలతోగు వరకు పాడైన రోడ్డు**

**గుంతలు పడి ప్రమాదకరంగా మారిన వైనం**

**ఇసుక లారీలు దిగబడితే అంతే సంగతులు**

**వాహనాల రాకపోకలు నిలిచిపోయి అడవిలో ఇక్కట్లు**

**సంబందిత శాఖ అధికారులు తూ .. తూ మంత్రంగా పనులు**

**ఇసుక లారీలను నియంత్రణ చేస్తేనే రోడ్డు బాగుపడేది**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలం లోని పలు గ్రామాల ప్రజలు ప్రయాణించాలంటే జలగలంఛ రోడ్డు ద్వారానే వెళ్ళాల్సి వస్తుంది. జలగలంఛ రోడ్డుకు జ్వరమొచ్చిందా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక లారీలు అధికలోడుతో వెళ్లడం మూలంగా రోడ్డుపై గుంతలు పడి దిగపడుతున్నాయి. నెల రోజుల్లో నాలుగు దఫాలుగా లారీలు దిగబడడం పోలీసు అదికారులు క్రేన్లతో తొలగించడం వంటి పనులు చేస్తున్నారు. పదే పదేగా ఇలాగే జరుగుతుండడంతో జలగలంఛ రోడ్డంతా పాడైపోయింది. ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపణలు వస్తున్నాయి. గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఇసుక లారీలు దిగబడితే ఇక అంతే సంగతులు. ఈ విదంగా రోడ్డు అధ్వానంగా మారింది. లారీలు దిగబడ్డాయంటే పసరా నుండి తాడ్వాయి మధ్యగల వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. వైద్యం చేసే డాక్టర్లు అవస్థలు పడుతున్న రోడ్లు. దిక్కు తోచని స్థితిలో రోడ్డు. జిల్లా కలెక్టర్ అయిన రోడ్డు పట్టించుకుంటేనే సరైన వైద్యం అందుతుందని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు గుంతలు పడిన ప్రదేశాలలో మట్టి పోస్తూ తూ .. తూ .. మంత్రంగా పనులు చేపించి చేతులు దులుపుకుంటున్నారు. ఇదిలా ఉండగా మంగపేట, చుంచుపల్లి, దూనెపల్లి, మణుగూరు ఇసుక క్వారీల నుండి వందలాది లారీలు ఇసుకను తరలిస్తున్నాయి. ఓవర్లోడ్తో వెళ్తున్న లారీలు గూడెంలలోనే రోడ్డు పాడైందని అంటున్నారు. ఈ లారీలను నియంత్రణ చేస్తే రోడ్డు బాగుపడుతుందని అంటున్నారు.

## గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### టిఎస్పీఎస్సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి

**భూపాలపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ఈనెల 16న గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులను సూచించారు. బుధవారం హైదరాబద్ కలెక్టరేట్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో సమాశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ సురేందర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..హల్ టికెట్లను ఇప్పటి వరకు డౌన్లోడ్ చేసుకోని వారు వెంటనే డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ హజరు దృష్ట్యా ఉదయం 8:30నిమిషాల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి అని అన్నారు. ఉదయం 10:15ల తర్వాత పరీక్షా కేంద్రంలో అనుమతి ఉండదన్నారు. హల్టికెట్తో పాటు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు తీసుకోని రావాలన్నారు. సిసి కెమెరాలు, పోలీసు బందోబస్తులో పరీక్ష నిర్వహణ ఉంటుందన్నారు. అభ్యర్థులు ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలన్నారు. జిల్లాకు సంబంధించి అభ్యర్తుల సందేహాల నివృత్తి కోసం 9030632608 నంబర్తో కాల్ సెంటర్ ఏర్పాటు అని తెలిపారు. అభ్యర్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలన్నారు.

గ్రూప్-1 పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్లను ఛీఫ్ కో-ఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్లను అదనపు కో-ఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ..జిల్లాలో 2373మంది అభ్యర్తులు పరీక్షకు హజరౌతున్నారని వీరికోసం 9పరీక్ష కేంద్రాలను పిద్ధం చేశామని, సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ జె.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి పరీక్షా కేంద్రంలో మహిళ పోలీస్ సిబ్బందిని ఉండే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్లో ఎస్పి సురేందర్ రెడ్డి, ఏసిఎల్బి దివాకర; ఆర్డిఓ శ్రీనివాస్, డిఈఓ, లైజన్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, తహాశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధురాతి మధురం సీతాఫలం

(మొదటి పేజీ తరువాయి..)

**ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం....**

సీతాఫలం ఇతర పండ్ల కంటే ఎక్కువ విటమిన్లు ఉంటాయని, ఏడాదికి అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు దొరికే ఈ సీతాఫలం పండ్లను ప్రజలు ఎంతో ఇష్టంగా కొనుక్కుంటారు. చిన్నపిల్లలు సైతం వీటిని తినేందుకు ఆరాటపడుతారు. వీటిలో చాలా పోషకాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు.

**ఉపాధినిస్తున్న సీతాఫలాలు....**

సీతాఫలాలు రైతులు కూలీలు చెట్ల నుండి తీసుకొచ్చి విక్రయించి ఉపాధి పొందుతున్నారు. రూ.10 నుంచి రూ.100 వరకు వివిధ రకాల సీతాఫలాలు విక్రయిస్తున్నారు. బస్టాండ్, మార్కెట్లతో ప్రజలు ఎంతో ఇష్టంగా వీటిని కొనుగోలు చేస్తారు.

## గ్రూప్-I పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)



పరీక్షా కేంద్రాలలో సంబందిత అభ్యర్థులకు సరిపడాఅవసరమైన మేర వసతులు కల్పించాలని, పర్నిచర్, టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే మహిళా, పురుష అభ్యర్థులను తనిఖీచేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలనీ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షాకేంద్రానికి అభ్యర్థులు ఒకరోజు ముందుగా వెళ్ళి పరీక్షా కేంద్రాన్ని దృవీకరించుకోవాలని, ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోనని వారు వెంటనే డౌన్లోడ్ చేసుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 8.30గంటలనుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 10:15 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని ఛైర్మన్ తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్తో పాటు ఏదేని ఫోటో గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్న పత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలో రికారునడ అయ్యే విధంగాచూడాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలకు ఇన్చార్జీలను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ప్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని,పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్లకు సూచించారు. విద్యార్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఉండాలని, ప్రశ్నాపత్రాల, ఓఎంఆర్ షీట్లో భద్రతకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమోట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ..... జిల్లాలో 17366 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయనున్నట్లు, 58పరీక్షా కేంద్రాలను సిద్దం చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు,పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించినట్లు ఆయనతెలిపారు. అనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ.... ప్రతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ్రతి పరీక్షా కేంద్రంలో మహిళా పోలీస్ సిబ్బందిని ఉండే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎస్సి బోస్, డీఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాద్, సూర్యనారాయణ, ఏసీపీ రమేష్, లైజన్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ప్రైవేటు ఎలక్ట్రీషన్ మృతి





టేకులపల్లి, ప్రభాతవార్త:
రైతు ఆపద్‌కాలానికి వ్యవసాయ పనుల విద్యుత్ లైన్‌ను మరమ్మత్తులు చేయడానికి వెళ్లిన ప్రైవేటు ఎలక్ట్రీషన్ బానోత్ వీరన్న (40) విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం కొత్తతండా జీ పంచాయతీకి చెందిన బానోత్ వీరన్న ఒడ్డుగుంపుకు చెందిన రైతు వ్యవసాయ విద్యుత్ మరమ్మత్తుల కోసం వీరన్నను సంప్రదించగా విద్యుత్‌శాఖ వారి అనుమతితో వీరన్న విద్యుత్ పనుల మరమ్మత్తుల కోసం విద్యుత్ స్థంభం ఎక్కగా కరెంట్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు మృతుని బంధువులు కలసి విద్యుత్‌శాఖ వారి నిర్లక్ష్యంతోనే వీరన్న మృతి చెందాడని ఆందోళనకు దిగారు. మృతదేహాన్ని సంఘటన స్థలంలోనే ఉంచి బోమ్మనపల్లి సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. సంఘటన వివరాలు తెలుసుకున్న విద్యుత్‌శాఖ అధికారులు వీరన్న మృతి పై విచారం వ్యక్తం చేస్తూ సంఘటన పై విచారణ నిర్వహిస్తామని మృతుని కుటుంబానికి 8లక్షల ఎక్స్‌గ్రేసియ అందేలా చూస్తామని హామి ఇచ్చారు. సంఘటన జరిగిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లిన సీఐ వెంకటేశ్వరావు, ఎస్సై శ్రీనివాస్‌లు మృతునికి బంధువులతోను విద్యుత్‌శాఖ వారితోను చర్చలు జరిపి ఆందోళనను విరమింపజేశారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు కలరు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ఇల్లెందు, ప్రభాతవార్త :
విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇల్లెందు పట్టణంలోని పాత బాలాజీ టాకీస్ సమీపంలో బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంకు చెందిన ఎస్‌కె సైదులు అనే వ్యక్తి పాత బాలాజీ టాకీస్ సమీపంలో కొత్త ఇళ్లు నిర్మాణం చేసుకుంటున్నారు. అక్కడున్న విద్యుత్తు మోటారు పనిచేయక పోవడంతో మరమ్మతులు చేసే ప్రయ త్నంలో విద్యుదాఘాతం జరిగింది. విషయం తెలిసిన వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లే ముందే సైదులు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# స్వరాజ్యమ్మకు పలువురు ఘన నివాళులు





వైరా,అక్టోబర్12,ప్రభాతవార్త:
వైరాలో సీనియర్ రాజకీయ నాయకులు ధూళిపాళ్ళ నాగేశ్వరరావు, నర్సింహారావుల తల్లి ధూళిపాళ్ళ స్వరాజ్యమ్మ దశదిన కర్మను స్థానిక కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతుమ్మల యుగంధర్, శ్రీరామనేని విజయభాస్కర్, జిల్లా పార్టీ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పొదిలి హరినాథ్, శీలం వెంకటనర్సి రెడ్డి, కట్ల రంగారావు, మూడుముంతల బుజ్జి, తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరి చలపతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, చింతనిప్పు మురళీధర్‌రావు, గుమ్మడిదల వెంకటనారాయణ, దామోదర్, అన్నదాత వెంకటేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, శ్రీరామేని రామస్వామి, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, కొత్త వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, కొణతాలపల్లి సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు, కట్టా కృష్ణార్జున్‌రావు, సిపిఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కట్టా శేఖర్‌బాబు, మాదినేని లక్ష్మణరావు, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, ఊరుకొండ వెంకటేశ్వరరావువ, చింతనిప్పు రాంబాబు, ఏడునూతల రవికుమార్, ఏడునూతల శ్రీకాంత్, శ్రీనివాసరావు, గంధసిరి కమలాకర్, ఏడునూతల ప్రసాదరావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:
ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో జరిగే సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, గార్ల మండల వైస్ ఎంపీపి కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మహాసభకు లక్షలాది మంది హాజరు కావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశ రాజకీయాలతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం నాంది పలుకుతుందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం దేశ ప్రజల విముక్తి కోసం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, నాదెళ్ల పద్మ, కళింగ రెడ్డి, గంగరబోయిన రాజు, మందనపు రాజు, శాంతి, పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:
గుజరాత్‌లోని బిల్కిస్ భానును అత్యాచారం చేసిన 11 మంది రేపిస్టులను శిక్షించాలని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మామిళ్ల సామలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం కావాలని దుండగులను క్షమాభిక్ష పేరుతో విడుదల చేసిందని క్షమాభిక్షను రద్దు చేసి యథావిధిగా శిక్షను కొనసాగించాలని కోరారు. దేశంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే బిజెపి ప్రభుత్వం నోరు మెదపడం లేదని ఇలాంటి పాలకులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. విజయ సారధి, నాదెండ్ల పద్మ, ఎండి. ఫాతిమా, అలీమా, పద్మ, రఫియా, గంగ, ఉమ, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్ల అరెస్ట్

మణుగూరు క్రైమ్,అక్టోబర్ 12 ప్రభాతవార్త:
మణుగూరు మండలం కమలాపురం గ్రామంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో దాడులు చేసి ముగ్గురు వ్యక్తులను సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై పురుషోత్తం బుధవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 4,200 నగదు,ఒక ద్విచక్ర వాహనం,ఒక మొబైల్ ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 20క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్



ముదిగొండ,అక్టోబర్ 12, ప్రభాతవార్త :
మండల పరిదిలోని బాణాపురం గ్రామ శివారులో తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన శ్యామ్ అనే వ్యక్తి అక్రమంగా 20క్వింటాలు రేషన్ బియ్యాన్ని అశోక్ లైలాండ్ ట్రాలీలో తరలిస్తుండగా సమాచారం మేరకు మార్గమధనయంలో ముదిగొండ పోలీసులు పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసి రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అందజేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసు నమోదు చేసినట్లు ముదిగొండ ఎస్సై తోట నాగరాజు తెలిపారు.

## మూఢనమ్మకాలను నమ్మకూడదు



డోర్నకల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:
నేటి సమాజంలో మూఢనమ్మకాలను నమ్మడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని ఎస్సై శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని బూర్గుపాడు గ్రామంలో మూఢనమ్మకాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడుంబా నిర్మూలన కోసం గ్రామంలోని యువకులు చైతన్యంతో పనిచేయాలని అందుకు పోలీసుల సహకారం ఉంటుందన్నారు. గుడుంబా కాచి విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎలాంటి సంఘటన జరిగినా అధికారులకు వెంటనే సమాచారమివ్వాలని ప్రజలను కోరారు. మూఢనమ్మకాలతో గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొల్పితే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బజ్జూరి ప్రమీల వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, పోలీస్ సిబ్బంది ముజారఫ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పనులలో జాప్యం చేయకుండా సత్వరమే పూర్తిచేయాలి

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

మహబూబాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి పరిశీలించారు. బుధవారం అధికారులతో కలిసి పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి పెండింగ్ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రసన్న రాణి, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, డిఈ ఉపేందర్, ఏఈ సురేష్, మార్నేని కిరణ్, ఈఈ క్రాంతి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## వృత్తి విద్య ద్వారానే స్వావలంభన

**సేవా అధ్యక్షురాలు సునితవెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్12:*



వృత్తి విద్య ద్వారా మాత్రమే మహిళలకు ఆర్థిక స్వావలంభన చేకూరుతుందని సింగరేణి మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు సునిత వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సింగరేణి సేవా ఆధ్వర్యంలో పీవీ కాలనీలోని మహిళలతోపాటుగా ఫైలట్ కాలనీలో యువతుల కోసం ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్కుతోపాటు జ్యూట్‌బ్యాగ్‌కు సంబంధించి శిక్షణ తరగతులను సేవా అధ్యక్షురాలు సునితవెంకటేశ్వరరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 సంవత్సరం నుంచి సింగరేణి యాజమాన్యం ఈ తరహా వృత్తి శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కొన్ని వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సంస్థలో ఉన్న ఉద్యోగులందరి సంక్షేమంతోపాటు పరిసర ప్రభావిత ప్రాంతంలోని నిరుద్యోగ యువకులకు పోలీసు, ఆర్మీ నియామకాల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో మరే ప్రభుత్వ రంగ సంస్థలో కూడా ఇటువంటి కార్యక్రమాలు జరగడం లేదన్నారు. పరిసర ప్రాంత సంక్షేమాన్ని సింగరేణి మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేపడుతున్న శిక్షణ కార్యక్రమాల ద్వారా యాజమాన్యానికి రుణపడి ఉండాలన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా మహిళలు స్వావలంభన సాధించేందుకు సింగరేణి కల్పిస్తున్న ఉచిత శిక్షణలో శ్రద్ధగా నేర్చుకొనడంతోపాటు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సేవా అధ్యక్షురాలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, లేడీస్ క్లబ్ సభ్యులు అనిత లలిత్‌కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సంక్షేమ అధికారి నరేష్, సేవా సెక్రటరీ షకీరా తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోడు భూముల సర్వే

**-జడ్పిటిసి పోశం నర్సింహరావు**

*మణుగూరు రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని పోడుభూములు సర్వే చేస్తున్న సమితిసింగారం, పగిడేరు ప్రాంతాలను జడ్పిటిసి పోశం నర్సింహరావు, మణుగూరు మండల అభివృద్ధి అధికారి కోట.వీరబాబు బుధవారం పరిశీలించారు. ఇప్పటి వరకు చేసిన సర్వే సమాచారం అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది రైతులు ఎన్ని సంవత్సరాల నుండి భూములను సాగు చేసుకుంటున్నారనే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. అనంతరం దరఖాస్తు చేసిన పోడు సాగుదారులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోడు భూముల సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. అదేవిధంగా పోడుసాగుదారుల పక్షాన నిలబడి పోడుభూములకు పట్టాల మంజూరు కోసం ప్రత్యేక కృషి చేసిన ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావుకు పోడు సాగుదారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బి.చంద్రశేఖర్, ఎంపివో పల్నాటి. వెంకటేశ్వరరావు, పంచాయితీ సెక్రటరీ రేష్మా, ఎఫ్ఆర్‌సి కమిటీ, పోడుసాగుదారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

**-జడ్పిటిసి పోశం నర్సింహరావు**

*మణుగూరు రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:*



దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని జడ్పిటిసి పోశం నర్సింహరావు అన్నారు. బుధవారం మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఎలక్ట్రానిక్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసిఐఎల్) అలింకో సంస్థలు ,స్త్రీ,శిశు, వికలాంగుల, వయో వృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు... గత ప్రభుత్వాల కంటే దివ్యాంగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రభుత్వంతో పాటు వివిధ కంపెనీలు ముందుకు వచ్చి వికలాంగుల అభివృద్ధికి ఎంతో కొంత తోడ్పాటు నివ్వటం ద్వారా వికలాంగులకు ట్రై సైకిల్, వినికిడి పరికరాలు, కృత్రిమ కాలు అమర్చడం జరుగుతుందన్నారు. శిబిరంలో 135 మందికి పరీక్షలు చేయగా 98 మందిని సహాయ ఉపకరాలకి ఎంపిక చేయడం జరిగిందన్నారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఎంపిక శిబిరంలో ఎంపిడివో వీరబాబు, సిడిపిఓ జయలక్ష్మీ, ఈసిఐఎల్ సంస్థ డాక్టర్లు జే.సునీల్‌కుమార్, పి, వేణుబాబు, అలింకోపి అండ్ఓ స్వస్తి స్వరూప, ఆడియోలోజిస్ట్ సౌందర్య రాజ్, సూపర్‌వైజర్స్ సుశీల, వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్, వికలాంగులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి రూ.15లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

*మణుగూరు అక్టోబర్,12 ప్రభాతవార్త:*



కరోనాతో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు రూ.15లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోల్ ఇండియా ఒప్పందంలో భాగంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో యాజమాన్యం ఇటీవల చేసుకున్న ఒప్పందం ప్రకారం మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పని చేస్తూ కరోనాతో మృతి చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ బొల్లెం శ్రీకాంత్ (ఎస్టి,కోయ) కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాంత్ సతీమణి నాగమణి ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీర్‌రుద్దీన్‌కు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా బొగ్గు గని కార్మిక సంఘ నాయకులు నాసర్‌పాష మాట్లాడుతూ.. శ్రీకాంత్‌కు బార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారని ఆయన మృతితో కుటుంబం దిక్కులేని వారయ్యారని..ఎక్స్‌గ్రేషియా చెల్లింపుతో ఆర్థికంగా ఆ కుటుంబానికి ఎంతో కొంత ఉపయోగం ఉంటుందని యాజమాన్యం సత్వర చర్యలు చేపట్టాలని నాగమణికి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు జయరాజు, ఏరియా కాంట్రాక్ట్, యూనియన్ అధ్యక్షులుఅంగోత్ మంగీలాల్, రమ్ అవతార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ అవగాహన సెమినార్

*మణుగూరు రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:*

ఆధునిక సమాజంలో అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తున్న తరుణంలో మోసగాళ్లు, దొంగలు సైతం తమ విధానాన్ని మార్చి బ్యాంక్ ఎకౌంట్లో నుండి దొంగతనాలకు పాల్పడుతున్నారని వారి పట్ల జాగ్రత్త అవసరమని ఎస్సై.పురుషోత్తం అన్నారు. బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్‌క్రైమ్‌పై అవగాహన, సెమీనార్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు... కొంత నిర్లక్ష్యం ప్రదర్శించిన బ్యాంక్ అకౌంట్ ఖాళీ చేసే విధంగా నేరగాళ్లు తయారయ్యారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కోట్ల రూపాయలలో లాటరీలు, బహుమతుల రూపంలో ధనం వస్తుందని " ఓటిపి"లు చెప్పాలంటూ ఫోన్ చేసి ఓటిపి చేప్తే ఎకౌంట్ ఖాళీ చేస్తున్నారని దీని పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. చదువుకున్న మేధావులను సైతం చిన్న ఆశ చూపి బురిడి కొట్టిస్తున్నారన్నారు. సైబర్ క్రైమ్‌ల మీద విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న టిఆర్ఎస్ నాయకులు

**-మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం**

**-పిల్లల చదువుకు హామీ**

*పినపాక ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన చిన్ని పుల్లయ్య గత కొన్ని రోజుల క్రితం గుండె పోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న మండల టీఆర్ఎస్ పార్టీ కమిటీ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మానవత్వంతో అండగా నిలిచారు. కుటుంబసభ్యులకు రూ.13వేలు నగదు, 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి చదువులకు తాము సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి ఆపదకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకొని సహాయం అందజేసిన టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, స్థానిక సర్పంచ్ కోరం రజిని, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, వార్డు మెంబర్ ముల్లంగి వెంకటరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు బూర రమేష్, పప్పుల వెంకటరెడ్డి, ముక్కు నాసర్ రెడ్డి, సత్తిబాబు, గోపాల్, వెంకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: భట్టి, లింగాల



***మధిర, అక్టోబర్ 12, ప్రభాతవార్త :***

మధిర పట్టణంలో అభివృదినద పనులపై దృష్టి సారించి ఆ దిశగా ప్రభుత్వంతో చర్చించినట్లు సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇదే క్రమంలో ప్రభుత్వం ద్వారా రూ. కోట్లు నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం పేర్కొన్నారు. మధిరి పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆద్వర్యంలో చేప ప్లిలలను విడుదల చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా భట్టి విక్రమార్క, లింగాల కమల్‌రాజు, స్దానిక ప్రజా ప్రతినిధులు హాజరైయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయాంలో కేంద్ర పర్యటక శాఖ సహాయ మంత్రిగా ఉన్న చిరంజీవి నిధుల నుండి రూ. 5కోట్లను మధిర చెరువు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిందన్నారు. అయితే వివిధ కారణాల వలన ఈ పనులు పూర్తి కాలేదని ఆయన పేర్కొన్నారు. మధిర ట్యాంక్ బండ్‌తో పాఉట పట్టణంలోని అంతర్గత డ్రైనేజీ వ్యవస్ధను ఏర్పాటు చేయడం, మినీ స్టేడియం నిర్మాణం త్వరితగతిన పూర్తితో పాటు ఇతర అభివృద్ది పనుల విషమై ప్రభుత్వంలోనఇ సంబందిత శాఖ మంత్రులతో తాను మాట్లాడడం జరిగిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర పట్టణంతో పాటు నియోజకవర్గంలో ఉన్న పలు అభివృద్ధి పనుల విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.... పర్యాటకంగా మధిర ట్యాంక్ బండ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5.75కోట్లను విడుదల చేసి అభివృద్ధి చేపట్టడం జరుగుతున్నదని, అలాగే మున్సిపాలిటీ పరిధిలో పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. 2016 నుంచి ప్రభుత్వం మత్స్య సహకార శాఖ ద్వారా సభ్యులకు సబ్సిడి కింద చేప పిల్లలను అనేక పరికరాలను ఆగోలను అందజేయడం జరుగుతుందని కమల్‌రాజు పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర మంత్రి కేటీఆర్ చేతులమీదుగా మధిర ట్యాంక్‌బండ్‌తో పాటు ఇతర అభివృద్ది కార్యక్రమాను ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి ఆంజనేయస్వామి, వైరా డివిజన్ అధికారి బుజ్జిబాబు, సొసైటీఛైర్మన్ పులిపాటి సుభ్బారావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, వైవి అప్పారావు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేసిన భద్రకాళి లయన్స్ క్లబ్



***పోచమ్మమైదానం, అక్టోబర్ 12, ప్రభాతవార్త***

నేటి బాలలే రేపటి పౌరులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు వారి ఆర్థిక ఇబ్బందులతోస్కూల్ బ్యాగ్‌లు, నోట్ బుక్స్ కొనలేని పరిస్థితి నెలకొని ఉన్న పేద పిల్లలకు మానవత్వంతో భద్రకాళి లయన్స్ క్లబ్ 320ఎఫ్ అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్, ఆధ్వర్యంలో లయన్ చీర్ల మల్లారెడ్డి ఆర్థిక సహకారంతో పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులను అక్కున చేర్చుకుని వారికి స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతాప్ నగర్, కరీమాబాద్, హన్మకొండ, మట్టేవాడ ఉన్నత పాఠశాలలోని సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులకు హన్మకొండ భద్రకాళి క్లబ్ వరంగల్ జిల్లా గవర్నర్ కన్నా పరుశురాములు చేతుల మీదుగా పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని ఎంతమందికి సహాయం అందించామన్నదే ముఖ్యమని అలాగే గతంలో లాగే పేద విద్యార్థులకు ఆర్థికంగాను సహకరిస్తూ ముఖ్యంగా వారికి చదువుకు అవసరమైన వస్తువులను అందిస్తున్నాని ముఖ్యంగా భివిష్యత్తులో మీరుకూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగే పేద విద్యార్థులకు ఇదే విధంగా సహాయం అందించాలని వారు సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీటీఏ వరంగల్ అధ్యక్షులు దుర్గం రవి, జీటీఏ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జ వెంకటేశం, డీసీటీ అల్లాడి ప్రభాకర్, అడ్మిన్ చంద్రగిరి ప్రసాద్, రీజియన్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్, జోన్ ఛైర్మన్ హన్మంతు, లయన్స్ క్లబ్ జోనల్ భద్రకాళి క్లబ్ 320ఎఫ్ కోశాధికారి కే. భిక్షపతి, డీసీ, పీఎస్టీ హనరింగ్ ఛైర్మన్ పుట్ట హరి కిషన్ రెడ్డి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జి మహిళలకే పారిశ్రామిక రంగాల్లో చేయూత

-రానున్న రోజుల్లో మహిళా వ్యాపారవేత్తలకే ప్రోత్సహకాలు-హైదరాబాద్‌లో బ్యాంక్ కో-ఆర్డినేటర్లకు సెర్ప్ అధికారుల సమన్వయ సమావేశం

***వర్ధన్నపేట,అక్టోబర్12,ప్రభాతవార్త***

మహిళా స్వయం సహాయక సంఘాలలో రుణాలు పొంది వ్యాపార రంగాల్లో రాణించాలనే ఆసక్తి గల మహిళలకే పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి పర్చుటకు తగిన ప్రోతా స్రహకాలను అందించడానికి ప్రభుత్వం తగిన ప్రణాళికలు రూపొందిస్తుందని డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ఇల్లంద మణికంఠ స్వయం సహాయక సంఘం సభ్యురాలు కొంగ రజిత తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో సెర్ప్ సీఈవో సందీప్ సుల్తానియా ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్ధ,రాష్ట్ర డైరెక్టర్లు బ్యాంకు కో-ఆర్డినేటర్లకు నిర్వహించిన సమన్వయ సమావేశానికి వరంగల్ జిల్లా నుండి వారు పాల్గొన్నట్లు తెలిపారు.

జిల్లా నుండి బెస్ట్ ఎంటర్పైనర్గా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కొంగ రజిత



సరస్వతీ
గ్రామైక్య సంఘం

మణికంఠ మహిళా సంఘం సభ్యురాలుగా సంఘంలో చేరి దశల వారీగా పొందిన రుణాలతో చేపట్టిన సుస్ధిర వ్యాపారాలను నిలదొక్కుకునే విధివిధానాలను అధికారులకు వివరించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళా స్వయం సహాయక సంఘాల్లో చిరు వ్యాపారాలను ఏర్పాటు చేసుకున్న మహిళాలకే వాటిని అభివృద్ధి పరు చ్చటకు పెద్ద మొత్తాల్లో రుణాలను అందించి తగిన ప్రోత్సా హకాలను ఇవ్వనున్నట్లు తెలిపారన్నారు. సమావేశంలో డిఆర్డిఏ ఏపిడి గొట్టె శ్రీనివాస్,నాన్ ఫామ్ డిపిఎం భవాని,కొంగ రజితలను డైరెక్టర్లు నరసింహారెడ్డి ,ప్రోగ్రాం మేనేజర్లు శ్రవణ్‌కుమార్ వివిధ అధికారులు అభినందించారు.




# గురుకుల కళాశాలను పరిశీలించిన భట్టి



***బోనకల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :***


బోనకల్ మండల కేంద్రంలో ఉన్న బీసీ గురుకుల కళాశాలను తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకులు మధిర శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు బుధవారం పరిశీలించారు. ముందుగా కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది కలిసి సీఎల్పీ నేత భట్టి విక్రమారనకు గెస్ట్ ఆఫ్ హనర్‌గా స్వాగతం పలికారు. భట్టి విక్రమార్క కళాశాల విద్యార్థులతో మాట్లాడి అక్కడ వసతులు గురించి అడిగి



తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వంటలను వండుతున్న తరీఉ తెన్నులు సందర్శించి మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని వారికి ఆదేశించారు. ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం కలిపించడమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని అందుకు అనుగుణంగా మీరందరూ విద్యార్థులకు ఆ విధమైన వాతావరణం కల్పించాలని ప్రిన్సిపాల్, బోధనా సిబ్బందికి చెప్పారు. హాస్టల్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రావు రాధిక, ఎంపీడీవో వేణుమాదవ్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి కండక్టర్ ఆత్మహత్య

***సత్తుపల్లి,అక్టోబర్ 12,ప్రభావార్త:***



వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ బింగి వెంకటేశ్వరరావు (47) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం జరిగింంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మధిర ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న బింగి వెంకటేశ్వరరావు ఆర్థిక అవసరాల కోసం అప్పులు చేయడం జరిగింది. ఈ మేరకు అప్పులు ఇచ్చిన వారు పదే పదే అడగడంతో ఆందోళనకు గురై స్వగ్రామమైన కందుకూరు వచ్చి తన ఆత్మహత్యకు ఐదుగురు వ్యక్తులు ముఖ్య కారణమని సూసైడ్ నోట్‌లో రాయడంతో పాటు సెల్ఫీ వీడియోతీసుకొని పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## చెరువులో చేప పిల్లల విడుదల

***ఎల్కతుర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త***

మండలంలోని దామెర గ్రామంలో మత్స్యకారులు ప్రభుత్వ పరంగా ఇచ్చే సబ్సీడీలో భాగంగా చేపపిల్లలను కలిపినట్లు మత్స్యకారులు తెలిపారు. గ్రామంలోని బండ చెరువు మొదలగు పెద్ద చెరువులో చేప పిల్లలను కలిపినట్లు సంఘం అధ్యక్షులు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చేప పిల్లలు పెరగడం వల్ల ఆదాయం వచ్చి కుటుంబాన్ని పోషించుకుంటున్నామని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యులుగా గ్రామ సర్పంచ్ చల్లా రవీందర్ రెడ్డి హాజరై వారు చేప పిల్లలను కలిపి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడారి బిక్షపతి కడారి రాజేందర్ రాంసింగ్ పాల్గొన్నారు.




## ఏరియా వర్క్‌షాప్‌లో సహపంక్తి భోజనాలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో కొలువై ఉన్న దుర్గాదేవి నవరాత్రుల ముగింపు సందర్భంగా వర్క్‌షాప్ ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారుల ఆధ్వర్యంలో టి. శ్రీకాంత్ పర్యవేక్షణలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఏజీఎం రఘురాంరెడ్డి, డీవైజీఎం సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని మాట్లాడారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మైన్స్, ఓసీపీ, డిపార్ట్‌మెంట్, హెచ్‌వోడీలు, అధికారులు, ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు, బ్రాంచి నాయకులు, ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన కరుణాకర్

**సుజాతనగర్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:**



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సుజాతనగర్ ప్రాంత నివాసం మురికిపూడి శేఖరికి కొత్తగూడెం అమృత ఆస్పత్రి మేనేజర్ తన మిత్రబృందంతో కలిసి బుధవారం పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆలా నిరుపేద కుటుంబానికి చెందిన శేఖర్ ఆర్థిక పరిస్థితిని గమనించి మరికొందరు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, ఉదయ్ కుమార్, కష్ణతేజ, కిషోర్, దినేష్, వేల్పుల భాస్కర్, కుక్కముడి ముత్తయ్య, సాయి, వెంకటేష్, ముత్తేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ఆడిట్ బహిష్కరణ

**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ నర్సాపురం గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేసిన పనులను సామాజిక బృందం బుధవారం డోర్ టూ డోర్ సర్వే చేస్తున్న సమయంలో స్థానిక మేట్ దగ్గరుండి సర్వే చేపిస్తున్నదన్ని గ్రామస్తులు సామాజిక తనిఖీని బృందాన్ని బహిష్కరించారు.డోర్ టూ డోర్ సర్వే చేసేటప్పుడు మేట్‌ను పక్కన పెట్టి సర్వే చేయడం ఏంటన్ని బృందాన్ని నిలదీసారు.మా గ్రామంలో ఉపాధిహామి పథకం పనులలో అవకతవకలు జరిగాయని,ఉపాధిహామీ పథకంలో పనులు జరగని చోట నేమ్‌బోర్డులు ఏర్పాటు చేసి బిల్లులను మంజూరు చేశారు. సామాజిక తనిఖీ బృందం గ్రామానికి వచ్చే సమయంలో నేమ్‌బోర్డులు అధికారులు తొలగించారని ఆరోపిస్తు నిరసన తెలిపారు. పనులు జరిగిన ప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేసిన తర్వాత పారదర్శకంగా తనిఖీలు చేయాలని కోరారు. అదేవిధంగా మేట్లు రైతుల దగ్గర నుండి డబ్బులు వసూళ్ల చేసి టీఏ కుటుంబసభ్యులకు పోన్‌పే ద్వారా పంపడం జరిగిందని, పనికి వెళ్లని వారికి కూడా మస్టర్ చేయడం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. మొక్కలు లేవు కానీ వాటికి డబ్బులు వస్తున్నాయని, ఎంపీడీవోకు మేము గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సోషల్ ఆడిట్‌ను బహిష్కరించిన వారిలో ఎం.నరేష్, కృష్ణ, సున్నం రాములు, శ్రీనివాసరావు, కాంతమ్మ, మహేష్, ముత్తయ్య, సాయిరాం, చెన్నారావు, తిరుపతిరావు, వాడే వెంకటేష్, ఎం.వెంకటేశ్వర్లు, కె.మల్లయ్య తదితరులు ఉన్నారు.

# పోడు భూముల సర్వే సమగ్రంగా నిర్వహించాలి : కల్లూరి కిషోర్



**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

ప్రభుత్వం చేపట్టే పోడు భూముల సర్వేను సమగ్రంగా నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి కల్లూరి కిషోర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సీతారాంపురంపంచాయతీ ఆనందపురంలో జరిగిన సమావేశంలో కల్లూరి మాట్లాడుతూ పోడు భూముల సర్వేలు, ఫారెస్టు, పంచాయతీ అధికారులు పోడుదారుల సమక్షంలో సర్వే నిర్వహించాలని, అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. కొన్ని చోట్ల రాజకీయ, ధన పలుకుబడితో అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు సర్వేలు నిర్వహించి అసలైన పోడు దారులకు అన్యాయం చేసేలా సర్వేలు చేసేందుకు సిద్ధమవుతున్నారని, అలాంటి తప్పుడు సర్వేలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన, గిరిజనేతర, ఇతర పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వం, అధికారులను కోరారు. ఈ సమావేశంలో పాల్వంచ సబ్‌డివిజన్ కార్యదర్శి నిమ్మల రాంబాబు, పోడుసాగుదారులు ఊకే భద్రమ్మ, కోండ్రు లక్ష్మి, ఊకే శాంతమ్మ, సోయం రాముడు, జోగారావు, కోండ్రు వెంకటరమణ, వగ్గెల భద్రమ్మ, సోయం నాగమణి, కణితి వెంకటమ్మ, ఊకే సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆహార దినోత్సవ అవగాహన సదస్సు

**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



ములకలపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బీటినేని భద్రం ఆధ్వర్యంలో ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కోట్లాది రూపాయలతో చౌకదుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేస్తుందని, ఆ బియ్యం ఎక్కువమంది ప్రజలు తినకుండా ఉండటంతో అవి పక్కదారి పడుతున్నాయని, సుమారు రూ.30 విలువ చేసే కిలో బియ్యం ప్రభుత్వం ఒక్క రూపాయికే అందిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీలర్లు కూడా తమ దుకాణాల వద్దకు వచ్చే కార్డుదారులకు అందాల్సిన బియ్యం సక్రమంగా అందించాలని సూచించారు. ఈ సదస్సులో ఆర్ఐ తారాచంద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, డీలర్లు పాల్గొన్నారు.

## విలేఖరులపై దాడులను ఖండించిన జెడ్పీటీసీ

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మాఫియా కవరేజ్ కోసం వెళ్లిన లక్ష్మీదేవిపల్లి మండల సూర్యా దినపత్రిక విలేఖరి బడే పాషాపై ట్రాక్టర్ ఎక్కించి దాడులు జరపడం దారుణమని జెడ్పీటీసీ మేరెడ్డి వసంతక్క అన్నారు. ఈ దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం సృజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బడేపాషాను ఆమెతో పాటు ఎంపీటీసీ ముక్కెర శిరీష, అశోక్‌నగర్ సర్పంచ్ ఈసం నరేష్‌లు పరామర్శించారు.



# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**అశ్వాపురం,అక్టోబర్12,ప్రభాతవార్త.**



మండలపరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 220మంది విద్యార్థినీ,విద్యార్థులకు బుధవారం ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న,ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌సాగర్ చేతులమీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనిక,పేద తారతమ్యంలేకుండా విద్యార్థులంతా సమానమేనన్న భావంతో మెలగాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఏకరూప దుస్తులను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఈటీ వేదకుమారి,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఐ జాతీయ మహాసభలను జయప్రదంచేయండి

**అశ్వాపురం,అక్టోబర్12,ప్రభాతవార్త.**



ఈ నెల 14నుండి విజయవాడలో జరుగనున్న సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అమలుచేస్తున్న మోడీని,కేసీఆర్‌లను గద్దె దించేందుకు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, అభ్యుదయవాదులు ఏకం కావాలన్నారు.ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,సహాయ కార్యదర్శులు కొండవర్తి ప్రసాద్,దంతాల జగదీష్,నాయకులు మేలపురం సురేందర్‌రెడ్డి, రాయపూడి రాజేష్,ఈసంపల్లి పవన్‌సాయి,దండి నాగేష్,తోట వెంకటనర్సయ్య,రెడ్డిబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై తిరగబడాలి



*కొత్తగూడెం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:* పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై సంఘటిత, అసంఘటిత కార్మికులు తిరగబడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా హమాలీ కార్మికులు ఏర్పాటు చేఇసన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్లాను నిర్వీర్యం చేసో8ందని, చట్టాలను యాజమాన్యాలు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులను సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో లేవన్నారు. ఈ నెల 14వ తేదీన విజయవాడలో జరిగే ర్యాలీ, బహిరంగ సభకు యూనియన్లకు అతీతంగా కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్‌కుమార్, యూనియన్ నాయకులు రమణయ్య, కొమరయ్య, సారయ్యత తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి




*జూలూరుపాడు, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:* ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజయ్య అన్నారు. స్థానిక ఎల్లంకి గార్డెన్స్‌లో బుధవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించారు. ఎలక్ట్రీషియన్ అందరూ కలిసిమెలిసి పనిచేసుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు అంజయ్యను శాలువ కప్పి సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు షరీఫ్, షరీఫుద్దీన్, రఘురాం, మండల అధ్యక్షుడు మోదుగు సుగుణారావు, మహదేవ వెంకటేశ్వర్లు, మహబూబ్, కృష్ణమాచారీ, చంద్రారావు, రవి, చీపు శ్రీను, నరేష్, రాజు, కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మాలమహానాడు నియోజకవర్గ సెక్రటరీగా కొప్పుల వీరవెంకటస్వామి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*



మాలమహానాడు కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ సెక్రటరీగా కొప్పుల వీర వెంకటస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల వీర వెంకటస్వామి మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి జాతీయ మాల మహానాడులో కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ సెక్రటరీగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్‌కు, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్‌లకు, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రామచంద్ర, గుడివాడ రాము, పగిడిపల్లి శ్రీకాంత్, సొల్లు రవి, కిరణ్, బాలకృష్ణలు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికలు

*కొత్తగూడెం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:* బీఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఇందులో భాగంగా జిల్లా ఉద్యోగుల ఎన్నికలు స్థానిక పోస్టాఫీస్ సెంటర్ వద్ద బీఎస్ఎన్ఎల్ టెలీఫోన్ కార్యాలయంలో జరిగాయి. జిల్లాలో మొత్తం 39 మంది ఓటర్లు ఉండగా అందరూ పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వందశాతం పోలింగ్ పూర్తి అయింది. ప్రిసైడింగ్ అధికారిగా కొండల్‌రావు, పోలింగ్ ఆఫీసర్‌గా రామరాజు, అసిస్టెంట్‌గా వెంకటేశ్వరరావులు, పోలింగ్ ఏజెంట్‌గా జైపాల్ రెడ్డి, రాంకుమార్, లక్ష్మీ పాల్గొన్నారు.



# రైతుసంక్షేమమే ధ్యేయం: కొత్వాల

*పాల్వంచ, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:* రైతు సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ అధ్యక్షుడు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక సహకార బ్యాంకులో సొసైటీ ద్వారా రైతులకు రుణాలు పంపిణీ చేశారు. మండలంలోని 11 మంది రైతులకు రూ.2.05 లక్షల రుణాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొసైటీ ద్వారా రైతులకు రుణాలు పంపిణీతో పాటు ఎంఆర్‌పీ ధరలకు ఎరువులు పంపిణీ, సబ్సిడీపై విత్తనాలు, ప్రభుత్వం మద్దతు ధరలకు ధాన్యం కొనుగోళ్లను చేపట్టామన్నారు. సన్నకారు చిన్నకారు రైతులకు సైతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం సొసైటీ సేవలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సహకార బ్యాంకు సూపర్‌వైజర్ సురేష్, ఎఫ్ఎల్‌సీ వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌ుావు, కనగాల నారాయణరావు, జరపనా సీతారాంబాబు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.






# ప్రజాదరణ చూసి ఓర్వలేకనే పార్టీ కార్యాలయం తగలబెట్టారు

*జూలూరుపాడు, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*



ప్రజాదరణ చూసి ఓర్వలేకనే పార్టీ కార్యాలయాన్ని తగలబెట్టారని, ఇలాంటి చర్యలకు పాల్పడిన నింధితులపై చర్యలు తీసుకోవాలని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక కొందరు దుండగులు చుండూరు పార్టీ కార్యాలయాన్ని సోమవారం తలగబెట్టి ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. చుండూరులో రేవంత్‌రెడ్డి రోడ్‌షో కోసం తీసుకొచ్చిన మెటీరియల్‌ను దుండగులు తగలబెట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# సామాన్యుడి వజ్రాయుధం సమాచారహక్కు చట్టం

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*



సామాన్యుడి వజ్రాయుధం సమాచార హక్కు చట్టం అని కొత్తగూడెం బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు అన్నారు. సమాచారహక్కు చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆ సంఘం కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయన స్వీట్లు తినిపించారు. ప్రభుత్వం, అధికారులు వివిధ సంస్థలు పారదర్శకత జవాబుదారీ తనాన్ని పెంపొందించేందుకు సమాచారహక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈకార్యక్రమంలో సమాచార రక్షణ చట్టం జిల్లా అధ్యక్షుడు గుండపనేని సతీష్, ఉపాధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మహిళా కన్వీనర్ పూనెం పద్మ, మాగం రమేష్, ఆనంద్, అక్బర్, శాంతి, వాసబోయిన శాంతి, సుమలత, యాదగిరి, గుణ సురేష్‌లు పాల్గొన్నారు.

# డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం



*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ఏరియా, కార్పోరేట్ మధ్య రీజినల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. రామవరం సాధన గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ పోటీలను పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు ప్రారంభించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, ఏరియాకు రీజినల్ స్థాయిలో, కంపెనీ స్థాయిలో అధిక సంఖ్యలో బహుమతులు గెలిచి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈనియర్ పీవో మజ్జి మురళి, వారిపెల్లి అజయ్, పాస్‌నెట్, రాజశేఖర్‌రావులు పాల్గొన్నారు.

# క్రీడలు సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలి

**భద్రాచలం ప్రభాతవార్త:**
నవంబర్ నెలలో జరిగే సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ క్రీడలు ఎటువంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరిగే విధంగా ఇప్పటినుండే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రు సంబంధిత అధికారులు ఆదేశించారు. బుధవారం తన చాంబర్లో ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ క్రీడలు నిర్వహణ, చేపట్టవలసిన కార్యక్రమాలపై, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ క్రీడలకు, తెలంగాణ రాష్ట్ర మంత్రులతో పాటు, రాష్ట్రం నుంచే కాక వివిధ జిల్లాల నుండి, స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, విఐపిలు, క్రీడలు జరుగు ప్రదేశాలకు వచ్చే అవకాశం ఉన్నందున వారితో పాటు క్రీడల్లో పాల్గొనే 5000 మంది క్రీడాకారులకు, 500 మంది వివిధ శాఖలకు చెందిన సిబ్బందితో పాటు క్రీడలకు సంబంధించిన కోచ్‌లు, పిడి, పిఈటిలకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. క్రీడలు ప్రారంభమయ్యే నాటికి క్రీడలు జరిగే క్రీడా మైదానాలు అన్ని సిద్ధంగా ఉండాలని, క్రీడా మైదానాలు తయారు చేయించాలని, అలాగే



క్రీడలు జరిగే ప్రదేశాలలో తాగునీటి వసతి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఈ క్రీడలు పాల్వంచ, క్రీడా పాఠశాల కిన్నెరసానిలో జరుగుతున్నందున క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించడానికి, క్రీడాకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ క్రీడల కోసం వివిధ కమిటీలను ఏర్పాటు చేసాం అని, ఆ కమిటీలతో త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశా, నిర్దేశం, సూచనలు తెలియజేయడం జరుగుతుందని, అందుకు సంబందిత క్రీడల అధికారి క్రీడలు జరుగు మండలాలైన పాల్వంచ, కిన్నెరసానిలోని క్రీడాస్థలాలను విద్యార్థిని, విద్యార్థులకు అనువుగా ఉండేలా సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో క్రీడాస్థలాలను చాలా అందంగా ముస్తాబు చేయించాలని ఆయన అన్నారు. క్రీడలు తిలకించడానికి వచ్చే ప్రముఖులకు, ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చే విధంగా ఏర్పాట్లు ఘనంగా చేయించాలని ఆయన అన్నారు. దాదాపు అన్ని ఐటీడీఏల నుంచి ఈ క్రీడలలో విద్యార్థులు పాల్గొంటున్నందున, క్రీడలు సజావుగా జరిగితే మన ఐటీడీఏకే కాకుండా మన జిల్లాకు కూడా మంచి పేరు వస్తుందని, ఆవిధంగా ఏర్పాట్లు జరిగే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్రీడాకారులు ఎంత సంతోషంగా మన జిల్లాకు వచ్చి క్రీడల్లో పాల్గొంటున్నారో అంతే సంతోషంగా వారి గమ్యస్థానాలకు వెళ్ళే విదంగా అతిధి మర్యాదలు ఘనంగా ఉండాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యతతో ఈ క్రీడలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఇన్చార్జి ఆర్సిఓ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏసీఎంవో రమణయ్య, క్రీడల అధికారి వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశాలు

### వార్తా కథనంపై స్పందించిన తహసీల్దార్

**చంద్రుగొండ, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**
మండలంలోని చంద్రుగొండ పంచాయతీలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కురుస్తున్నాయి. విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు అనే వార్తా శీర్షికపై స్థానిక తహసీల్దార్ రవికుమార్ స్పందించారు., బుధవారం అధికారులతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి చంద్రుగొండలో నిర్మించిన 40 డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో అర్హులైన 35 మంది లబ్దిదారుల ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ వెంటనే ఇవ్వాలని పంచాయతీశాఖ అధికారులకు ఎంపిక చేసిన మంజూరు పత్రాన్ని అందజేశారు. కొన్ని అనివార్యకారణాల వల్ల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారులు పేర్లను పంచాయతీ అధికారులకు ఇవ్వలేకపోయామని అన్నారు. వార్తా పత్రికలో వచ్చిన శీర్షికపై అర్హులైన లబ్దిదారుల డబుల్‌బెడ్‌రూంలకు వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని 35 మంది లబ్దిదారుల పేర్లు ఇచ్చారు. ఇక నుంచి డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు కూడా పంచాయతీలో జరిగే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మిగిలిన ఇండ్లకు ఎస్టీలు కాకుండా వేరే అగ్రకులాల వారు అక్రమంగా ఆక్రమించుకొని ఉన్నారన్నారు. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. వారిలో ఇళ్లలో నుంచి ఖాళీ చేయించి మిగిలిన ఐదుగురు లబ్దిదారులకు కూడా అందిస్తామన్నారు. త్వరలోనే స్లాపులు వెలవకుండా మరమ్మతులు చేస్తామని అధికారులు తెలిపినట్లు తహసీల్దార్ రవికుమార్ చెప్పారు.

# యంత్ర వినియోగ సామర్థ్యం పెరగాలి



### - టార్గెట్ కమిటీ సూచన

**మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్12ః**
సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో బుధవారం పర్యటించిన టార్గెట్ కమిటీ ఉత్పత్తి లక్ష్యాలకు సంబంధించి ఏరియా అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో టార్గెట్ కమిటీ కన్వీనర్, జనరల్ మేనేజర్ కోల్ ప్రొడక్షన్ అండ్ ప్రొడక్టివిటీ అధికారి సీహెచ్ నర్సింహారావు, జీఎం ఐఅండ్‌పీఎం అధికారి తుమ్మలపల్లి శ్రీనివాస్ బృంధంతో మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ జి.వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ నర్సింహారావు మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సమీక్షిస్తూ పలు కీలక సూచనలు చేస్తూ ఏరియాలోని పీకే ఓసీ-2, పీకే ఓసీ-4, మణుగూరు ఓసీలతోపాటు కేపీయూజీ గనుల ఉత్పత్తి, ఉత్పాదకతలకు సంబంధించి లక్ష్యాన్ని సాధించే విధంగా అవసరమయ్యే యంత్రాలు, విడి భాగాలు, మ్యాన్ పవర్ పటిష్టం చేసుకోవాలన్నారు. ఓసీ ప్రాజెక్టుల విస్తరణలో భాగంగా జరగాల్సిన భూ సేకరణ, తద్వారా ఏర్పడే సమస్య పరిష్కారానికి సంబంధించి అధికారులతో మాట్లాడారు. ఈ వార్షిక సంవత్సరం మణుగూరు ఏరియాకు నిర్ధేశించిన 116 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి సంబంధించి లక్ష్యాన్ని చేరుకోవడానికి పక్కా ప్రణాళికతో అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ప్రధానంగా సంస్థకు సంబంధించి యంత్ర వినియోగ సామర్థ్యం మరింత పెంచుకోవడం ద్వారా మాత్రమే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను నిర్ధేశించిన సమయానికి చేరుకోవచ్చు అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ జి.వెంకటేశ్వరరెడ్డి 2022-23 ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ మాసాంతం వరకు ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యం, సాధనకు సంబంధించి వివరాలు తెలిపారు. సెప్టెంబర్ నెలలో 8.77 టన్నుల ఉత్పత్తికి గాను 10.56 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 120 శాతం ఉత్పత్తితో సింగరేణి సంస్థలో మణుగూరు ఏరియా ముందజలో కొనసాగుతుందన్నారు. ఓబీ వెలికితీతకు నిర్ధేశించిన లక్ష్యం 14 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 10.49 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీయడం ద్వారా 75 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామన్నారు. బొగ్గు రవాణలో భాగంగా రైలు మార్గం ద్వారా 154 ర్యాక్ రవాణ జరిగిందన్నారు. మొత్తంగా 10 లక్షల 51వేల 737 టన్నుల బొగ్గు రవాణ జరిగిందన్నారు. ఇదే ఒరవడి కొనసాగితే ఏరియా వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సులభంగా అధిగమించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్పోరేట్ ఏజీఎం మాచారయ్య, ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా ఇంజనీర్ ఫిజరాల్డ్, కేపీయూజీ ఏజెంట్ డి.నాగేశ్వర్‌రావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారులు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారిల తోపాటు డీజీఎం(ఈఅండ్ఎం) నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగ ళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నేటి నుండి ఐటిఐ మూడవ విడత అడ్మిషన్‌లు ప్రారంభం

**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :**
ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో 2022 -2023 విద్యా సంవత్సరమునకు గాను మూడవ విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 13 తేదీ నుండి 17వ తేదీ వరకు అని ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మణ్ తెలియజేశారు. అభ్యర్థులు ఐటిఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై 01.08.2022 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని తెలియజేశారు.

## సాగర్ కాలువ గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామం వద్ద నాగార్జున సాగర్ ప్రధాన కాలువకు పడిన గండిని బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులు సాగర్ కాలువ క్రింద వరి ఎక్కువగా వేశారు. వరికి నీరు అవసరం ఉంటుంది. రైతులు ఇబ్బంది పడకుండా వారం రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేసి నీటి పునరుద్దరణ చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే సండ్ర ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులతో పాటు సీడీసీ చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, లక్కినేని వినీల్ పాల్గొన్నారు.

## స్వనాథ్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు చేసుకోండి

**కొత్తగూడెం, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**



డిప్లమ, ఇంజనీరింగ్ చదువుతున్న అనాథ విద్యార్థులు, కోవిడ్ కారణంగా మరణించిన కుటుంబాల పిల్లలు, యుద్దాలలో ప్రాణాలు కోల్పోయిన సాయుధ దళాల, పారా మిలటరీ దళాల పిల్లలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఏఐసీటీఈ ద్వారా అందిస్తున్న స్వనాథ్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా కోరారు. అర్హత పరీక్షలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగానే ఏడాదికి రూ.50 వేల చొప్పున కోర్సు పూర్తి అయ్యేంత వరకు ఈ స్కాలర్‌షిప్‌లను అందజేయడం జరుగుతుందని అన్నారు. మరింత సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.




## విస్తాకాంప్లెక్స్‌లోని వ్యాపారులకు నిత్యావసరాలు పంపిణీ

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఎదురుగా గల విస్తా కాంప్లెక్స్ నందు చిరువ్యాపారాలు నిర్వహిస్తున్న 120 మంది వ్యాపారస్తులకు సహాయంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య నిత్యావసరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. వరదల వలన నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, వరద సాయంగా ఇస్తానన్న రూ.10వేలు పూర్తి స్థాయిలో అందరికి అందించలేకపోయారని, నావంతు సహాయంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, చెంచు సుబ్బారావు, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరి ఎడారి ప్రదీప్, సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమళ్ళ రాము, ఉబ్బా వేణు, కోట రవికుమార్, అల్లాడి పౌల్, తోకల ప్రసాద్, సూదుల వీరస్వామి, పాల్గొన్నారు.



## ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



గోదావరి ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు జక్కుల రాంబాబు మాట్లాడుతూ .. గోదావరి ముంపు ప్రాంత ప్రజలుగత 58 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారని, ప్రభుత్వ అధికారులు స్పందించి నిరాహార దీక్షలు చేస్తున్న గోదావరి ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి, యువ నాయకులు రామకృష్ణ, పాషా, రఫీ, ముంపు ప్రాంత ప్రజలు లక్ష్మీ, జ్యోతి, ముంతాజ్, రమాదేవీ, లక్ష్మణ్, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కాశీనగరం గ్రామపంచాయతీలో ఉన్న సురవరం గ్రామం వద్ద నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ రేసులక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు బుధవారం ప్రారంభించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సీడీపీ నిధుల నుండి రూ.4.50 లక్షలు, రూ.1.20లక్షలతో సురవరం గ్రామంలోని ఎంపీపీ పాఠశాల నుండి తెల్లం చలపతి ఇంటి వరకు ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతాయని ఎంపీపీ, జడ్పీటీసీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి మౌళిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తున్నారని వారు అన్నారు. కాశీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కనకదుర్గ, ఎంపీటీసీ తునికి సీత, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కణితి రాముడు, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, కొమ్ము రంజిత్‌కుమార్, మట్టా శేఖర్, సంత్రపల్లి వెంకటేశ్వర్లు, గోనె మునింద్ర, తెల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు తావు లేకుండా పోడు సర్వే నిర్వహించాలి

### -సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పోడు భూములను క్షేత్రస్థాయిలో సర్వే జరిపి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా వాస్తవ సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ నాయకులు సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం పోడుభూముల సర్వేను చేపట్టింది. ఈ సందర్భంగా పోడు రైతుల పక్షాన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని దుమ్ముగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్‌కు బుధవారం అందించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. ప్రభుత్వం నిర్వహించే సర్వే పరిశీలన బృందాలలో స్థానిక ప్రజాప్రతినిధులను ఎఫ్‌ఆర్‌సీలను, ఆదివాసీలను భాగస్వాములను చేయాలని, ఆదివాసీ పేదలు సాగుచేసుకుంటున్న పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు ఇవ్వాలని, అటవీ అదికారులు చేస్తున్న దాడులు, దౌర్జన్యాలు ఆపాలని, అటవీ రక్షణ 2022 పేరుతో కేంద్రం ప్రభుత్వం తెచ్చిన ప్రతిపాదనలు ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంద నాయకులు కే.శ్రీనివాసరావు, టి.పుణ్యేశ్వరరావు, కామిశెట్టి ముద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎసెట్స్ డిస్ట్రిబ్యూషన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో దళితబంధుకు ఎంపికైన 22 మంది లబ్ధిదారులకు వారు ఎంచుకున్న యూనిట్స్‌ను ఎసెట్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య ప్రారంభించారు. దళితబంధు లబ్ధిదారులకు ముందుగా వచ్చినటువంటి మూడు ఆటోలను, టెంట్‌హౌస్ సెట్లను ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ డిప్యూటీసీఈవో బొగ్గుల నాగలక్ష్మి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవికుమార్, బలుసు సతీష్, చెంచు సుబ్బారావు, సుధీర్, ప్రదీప్, సుధాకర్, వెంకటేష్, దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బండారుగూడెం పాఠశాలను సందర్శించిన మానిటరింగ్ టీం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండల పరిధిలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను దుమ్ముగూడెం మండల ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ టీం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా 1 నుండి 5 తరగతులను పర్యవేక్షించారు. మానిటరింగ్ టీం అధ్యక్షులు నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం కాంతారావు ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా మానిటరింగ్ టీం చేత పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. పాఠశాలలో ఉన్న వసతులు,పరిసరాల పరిశుభ్రత పట్ల మానిటరింగ్ టీం సంతృప్తిని వ్యక్తం చేసింది. పాఠశాల అభివృద్ధికి హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు చేస్తున్న కృషిని



వారు ప్రశంసించారు. రిసోర్స్ పర్సన్ ఏ.జే.ప్రభాకర్, బీ.శ్రీనివాస్, మధుబాబు, పాఠశాల ఉపాధ్యా యులు ఏ.వీ.సీతారాం, టీ.వంశీ మోహన్, బి.రవి, ఆయా తిరుపతమ్మ పాల్గొన్నారు.

## ఇటీవల అనారోగ్యానికి గురైన జడ్పీటీసీ సీతమ్మకు పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మకు ఇటీవల డెంగ్యూ జ్వరం సోకి అనారోగ్యం పాలయ్యారు. గత 10 రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడి చికిత్సలు పొంది కోలుకుని తిరిగి స్వగ్రామం చిన్నబండిరేవు గ్రామం చేరుకోవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. ఎంపీపీ రేసులక్ష్మీ, టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఉపాధ్యక్షులు తునికి కామేష్, జడ్పీటీసీ సీతమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్యం



గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలు కుని ప్రజాసేవలో తిరిగి పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. ఆ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము రంజిత్‌కుమార్, సంద్రపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి బుధవారం హైదరాబాద్ పట్టణానికి చెందిన ఎస్.ఎస్.వి. అప్పా రావు రూ.1,01,116లను విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన దర్శనం అనంతరం ఆలయ అదికారులు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన వేదపండితులు అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# సార్లు మా గోస చూడండి...!





**ఐనవోలు, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టించి చేతికందిన చేను కోతుల పాలై రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో కోతుల బెడదతో మొక్కజొన్న, పత్తి పంటలు నాశనమై తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు వాపోయారు. పెట్టుబడి కోసం అప్పులు చేసి మరి సాగు చేసిన పంట చేతికందే క్రమంలో కోతుల మూలంగా తమ ఆశలు అడియాశలైయ్యాయని కంటతడి పెడుతున్నారు. ఒక్కసారిగా పంట చేనులపై కోతుల గుంపు పడడంతో భయభ్రాంతులకు గురై అదుపు చేయలేకపోతున్నామని తమ గోడును వెలిబుచ్చారు. రైతులందరూ కలిసి కోతుల గుంపును గుట్టల మీదకి, ఇతర గ్రామాలకు తరలించిన మళ్లీ వస్తున్నాయని వాటి కారణంగా బయట పనికికూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక రైతన్న...దేశానికి అన్నం పెట్టే రైతన్న ఇలా అనడం ఇనడం సర్వసాదారణం. రైతన్నకు పంట నష్టం వాటిల్లితే ఆదుకునే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరం. రైతు శ్రేయస్సే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ రైతులుఆరుగాలం కష్టించిన పంట చేతికందే క్రమంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నాశనమైతే సంబంధిత అధికారులతో అంచనా వేసి ఇస్తున్న నష్టపరిహారం కోతుల కారణంగా నష్టపోయిన రైతులకు కూడా వర్తింపజేయాలని వారు కోరుతున్నారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో పంట నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల కూడా తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వెలిబుచ్చారు. అలాగే మండల పరిధిలోని ప్రతి గ్రామంలో కోతుల బెడదతో భయభ్రాంతులకు గురైతున్నామని ప్రజలు, రైతులు వాపోతున్నారు. దీనిపై ఫారెస్టు అధికారులు స్పందించి కోతులను కట్టడి చేసి అడవి ప్రాంతానికి తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.

## రామప్పను సందర్శించిన బిసి కమీషన్ చైర్మన్

**వెంకటాపూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం క్రిష్ణ మోహన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంలు బుధవారం సందర్శించారు. ఆలయ పూజారులు స్వాగతం పలికి రామలింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ రామప్ప ఆలయం ప్రాశస్త్యం గురించి వివరించారు. వారి వెంట బిసి కమీషన్ సభ్యులు సిహెచ్. ఉపేందర్, పటేల్ నూలి, కే. కిషోర్ గౌడ్, వెంకటాపూర్ తహసీల్దార్ మంజుల, ఎస్సై లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## చేపల పెంపకం విధానం తెలిపిన శాస్త్రవేత్తలు



**ములుగు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం గ్రామంతో పాటు, జిల్లాలోని పంచాయతీ చెరువులను కేంద్ర ఆదిపతి డా. ఎన్. రాజన్న ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం బుధవారం పరిశీలించారు. కన్నాయిగూడెం చెరువులో చేపలకు సోకిన వ్యాధిని ఎర్రపుండ్ల వ్యాధిగా నిర్ధారించారు. నీటి యాజమాన్యం సరిగా లేనప్పుడు ఈ వ్యాధి సోకుతుందని, దీనిని ఆంటి బయాటిక్స్ ని వాడి నివారించవచ్చునని తెలిపారు. ఈ ప్రథమ దశలో ఉన్నప్పుడు గుర్తిస్తే సెకండరీ జబ్బులు రాకుండా ఉంటాయని అన్నారు. వ్యాధి సోకినందున నివారణకు మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే చెరువులను పరిశీలించి చేపలు పెంచే విధానాన్ని పరిశీలించారు. సహజ సిద్ద చెరువుల యాజమాన్యం, చెపల పెంపకం అధిక దిగుబడికి సహజ సిద్ద మేత తయారీ విధానం, పసరు గ్రౌండ్స్ ఏరా ్పటుకు కావాల్సిన జీవ ఎరువులను వాడుకునే విధానాన్ని మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.రాజన్న, డాక్టర్ బి.రవీందర్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**పెద్దవంగర, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

నిలబడితే తాకే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను చూసి రైతులు, ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏండ్లకింద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసిన వాటికి నిరంతర పర్యవేక్షణ కరువైంది. దీంతో కరెంట్ షాక్ ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని స్థానిక రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చేప్పిన చేస్తాం, చూస్తాం అనే సమాధనాలు తప్ప మిడిల్ పోల్ వేయడానికి ముందుకు రావడం లేదు. బిల్లుల వసూలుపై ఉన్నా శ్రద్ధ సమస్యలను పరిష్కారించడంలో చొరవ చూపడంలేదని రైతులు మండిపడుతున్నారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఈ సమస్యపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండలంలోని రామచంద్రుతండా గ్రామంలో రైతుల పంట పోలాలలో కొన్ని నెలలుగా దాదాపుగా 12 స్తంబల వరకు విద్యుత్ తీగలు నిలబడితే తాకే ఎత్తులో వేలాడుతున్నాయి. రైతులు విద్యుత్ తీగలతో ఇబ్బంది పడుతూ పంటను ఎటువంటి సాగు చేయలేక పోతున్నమని వాపోతున్నారు. వ్యవసామ పోలంలో నిలబడితే తాకే ఎత్తులో వ్రేలాడుతున్న విద్యుత్తు అధికారులకు చేప్పిన పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొన్నారు.



## కష్టపడి చదవాలి
# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి
### జిల్లా విద్యాశాఖాధికారి ఎండి. అబ్దుల్ హై

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎండి. అబ్దుల్ హై అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లిలో ప్రభుత్వోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు జీవితాన్ని మార్చేస్తుందని ఆ దిశగా ప్రతి విద్యార్థి ప్రయాణించాలని కోరారు. ఉపాధ్యాయులు ఆర్. శ్రీధర్ రెడ్డి చొరవతో నూకల కృష్ణారెడ్డి జ్ఞాపకార్ధం కుమారు నూకల మహేందర్ రెడ్డి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ధనుష్, నవ్య, స్వాతి, మహేష్‌లకు నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, విద్యాశాఖాధికారులు మందుల శ్రీరాములు, విద్యా కమిటీ చైర్మన్ చిరంజీవి, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, వెంక ట్రామ నర్సయ్య, గురునాధరావు, నరేష్ కుమార్, ఉప్పలయ్య, తిరుపతి, శోభారాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, సంజీవ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి
### బాలల పరిరక్షణ అధికారి జి.రాజకొమురయ్య



**రేగొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని మడత్తపల్లి గ్రామంలో సర్పంచ్ కుసుంబ రంజిత్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, బాలల సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన 16మంది సభ్యులతో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. బాలల సంరక్షణే ధ్యేయంగా కమిటీలు పని చేస్తాయని, కమిటీ ఛైర్మన్‌గా స్థానిక సర్పంచ్ కుసుంబ రంజిత్ కుమార్, కార్యదర్శిగా పంచాయతీ కార్యదర్శి సునీల్, కన్వీనర్‌లుగా అంగన్‌వాడీ టీచర్లు రజిత, స్వప్న వ్యవహరించనున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు. ఎవరైనా బాలల హక్కులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైతే 1098టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భద్రయ్య, డిసిపియు సోషల్ వర్కర్ ఎం.శైలజ, ఔట్ రీచ్ వర్కర్ పి.సోషల్ కుమార్, విపిఓ ఎం.రాజయ్య, ఛైల్డ్‌లైన్ టీం మెంబర్ భాస్కర్, రామ్‌చరణ్, ఏఎన్ఎం రమాదేవి, పాఠశాల యజమాన్య కమిటీ కోటి, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న గ్రూప్ I పరీక్షలు
## సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి
### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ నెల 16న నిర్వహించబోయే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రూప్ 1 పరీక్షా నిర్వాహకులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షలు ఉదయం 10: 30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని, జిల్లాలో 4058 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటెండెంట్, అధికారులు, ఇన్విజిలేటర్లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు నియమించడం జరుగుతుందన్నారు. అట్లే పరీక్షా కేంద్రం వద్ద విద్యుత్ శాఖ, వైద్యశాఖ, ఆర్టీసీ శాఖ సమాయత్తం చేయడం జరుగుతుందని ఈ పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 నుండి పరీక్షా కేంద్రాలకు అనుమతించబడతారని 10:00 లోపు గేట్లు మూసివేయబడతాయన్నారు. కావున అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలన్నారు. పరీక్షా కేంద్రం ప్రవేశ మార్గం వద్ద అభ్యర్థులను బయోమెట్రిక్ విధానం అమలు చేయబడుతుంది. పరీక్షా కేంద్రం వద్ద మరియు పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అములులో ఉంటుందని, పటిష్టమైన ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.



# రాజకీయ జోక్యం లేకుండా పోడు భూముల సర్వే చేయాలి : ప్రజాపంథా



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** ప్రస్తుతం నడుస్తున్న పోడు భూముల సర్వేల విషయంలో రాజకీయ జోక్యం ఉండకుండా చూడాలని ప్రజాపంథ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తహశీల్దార్ కృష్ణవేణికి కలిసి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చేందకు రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ,ఫారెస్టు శాఖలో సంయుక్తంగ సర్వే చేయిస్తుందని అయితే వీరి వెంట అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఉండటం కొంత ఇబ్బంది కరంగ మారిందన్నారు.అయితే స్దానికంగ ఉన్న ఇతర పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులును రాన్వికపోవటం అనేక అనుమానాలకు దారి తీస్తున్నాయాన్నరు.దశాబ్దాల కాలంగ పాత రొంపేడు,పోలారం,పోచారం,కొమరారం పంచాయతీల్లో పోడు వ్యయసాయం చేసుకుంటున్న వారి భూములను ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకోని వాటి చుట్టు కందకాలు తీసారన్నారు.వీటని సర్వే చేయకపోవటం బాధాకరమన్నారు.వీరికి హక్కు పత్రాలు ఇవ్వకపోటంతో అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు.దీని దృష్ట్యా సర్వేలో ఏలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు.అయన వెంట సీపీఐఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకులు నాయిని రాజు,వెంకన్న,కోటయ్య, వీరభద్రం, యాదగిరి, ఎర్రయ్య,రాఘవులు, కోటేశ్వరరావు, రామస్వామి కొమరారం ఎంపీటీసీ ఆజ్మీరా బిచ్చా తదిరులు పాల్గొన్నారు.




## పటిష్టంగా పోడు భూముల సర్వే

### క్షేత్రస్దాయిలో వాస్తవ పరిస్దితులను పరిశీలించిన ఆర్డీవో



**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** పకడ్బందీగా పోడు భూముల సర్వే నిర్వహించాలని ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంవి రవీంద్రనాథ్ కోరారు.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పోడు భూముల సర్వేను బుధవారం క్షేత్రస్దాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు,సూచనలు కూడా చేశారు.త్వరితగతిన సర్వే నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.అటవీ భూముల్లో కాలినడకన కలియతిరిగారు.వాస్తవ పరిస్దితులను పరిశీలించారు.పోడు భూముల సమస్య పరిష్కార దిశగా ఆర్డీవో అడుగులు వేశారు.పోడు భూముల సర్వేలో గిరిజనులు ఏలాంటి వివాదాల జోలికి వెళ్ళకుడా అటవీ శాఖతో పాటు సర్వే జరుగుతున్న సమయంలో సమయస్పూర్తితో వ్యవహరించి పరిష్కరించుకోవాలని కోరారు.ఎక్కడా కూడా తొందరపడి ఘర్షణలు,గొడవలకు దారి తీయకుండా సానుకూల వాతావరణంలో పోడు భూములు సర్వేకు సహకరించాలని పోడు సాగుదారులను కోరారు.సర్వే తదుపరి నివేదికను గ్రామ సభకు సమర్పించాలని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు.పోడు చేస్తున్న భూమిని కాకుండా కొత్తగా అటవీ భూమిని ఆక్రమణ చేయవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జి.కృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, మండల రెవిన్యూ ఇన్సిపెక్టర్ ఎండి అలీ అక్బర్, పంచాయితీ కార్యదర్శి రవికుమార్, ఏఈవో బి.జగదీశ్వర్, ఎఫ్‌బివో, రైతులు,ఎఫ్ఆర్సీ కమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

## ఊటుకూరు పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



ఊట్కూరు గ్రామ పెద్దలు ఏపూరి మహేందర్‌కుమార్ కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఏపూరి రఘురాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం కంప్యూటర్ సిస్టమ్‌ను వితరణగా అందజేశారు.దీంతో ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు కంప్యూటర్ సిస్టమ్‌ను ప్రారంభించి పాఠశాలకు అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ....పాఠశాల అభివృద్ధి పథంలో ఆదర్శవంతంగా ఉందని సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించేందుకు కంప్యూటర్ సిస్టమ్‌ను స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి అందజేసిన మహేందర్‌కుమార్ వారి కుమారుడు రఘురాంను అభినందించారు.వారి దాతృత్వంను కొనియాడారు.సర్పంచ్ కొడెం సులోచన రఘురాం చొరవను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడెం సులోచన, హెచ్‌ఎం వి.శ్యాంసుందర్, ఎం.సోమయాచారి, జి.బాలాజీ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఏరియా వర్క్ షాప్‌లో దుర్గమ్మకు పూజలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వర్క్ షాప్‌లో దసరా సందర్భంగా దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా బుధవారం అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఏరియా జీఎం ఎం.షాలేమురాజు పాల్గొన్నారు. అనంతరం అక్కడే సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, ప్రాజెక్టు అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, జీ ఆనంద్, ఎస్ఈ స్టోర్స్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఇంజనీర్లు పవన్‌కుమార్, వీరునాయక్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం.. వ్యాసరచన.. వక్తృత్వ పోటీల నిర్వహణ




**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఆజాది కా అమృత్ మహోత్సవ్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా 82వ వారం కార్యక్రమం బుధవారం ఇల్లెందు సింగరేణి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో గాంధీజీ పాత్ర అనే అంశపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు జీఎం ఎం.షాలేము రాజు చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రావీణ్యత సంపాదించాలని, ఇలాంటి పోటీల్లో పాల్గొని తమలోని నైపుణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో గాంధీజి పాత్ర అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, సురేష్‌బాబు, లక్ష్మినారాయణ, పీవీ నరసమ్మలు పాల్గొన్నారు.

## బానోత్ ఉషాకి యూనివర్సిటీ డాక్టరేట్

**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



గోవింద్రాల గ్రామానికి చెందిన బానోతు ఉషాకి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది.హిస్టరీ విభాగంలో "జైన మాన్యుమెంట్స్ ఇన్ తెలంగాణ-ఏ స్టడీ" అనే అంశం పై డాక్టర్ తక్కెనపల్లి దయాకర్‌రావు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.దీంతో ఉషాకి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఉషాకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు అధ్యాపకులు ,ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ,సాక్షరభారత్ కో ఆర్డినేటర్లు హర్షం వ్యక్తం చేశారు.ఉషా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు గుగులోత్ నెహ్రు సతీమణి.ఉషా గతంలో గోవింద్రాల గ్రామంలో సాక్షరభారత్ కోఆర్డినేటర్‌గా పనిచేసి అందరి మన్ననలను కూడా పొందండం జరిగింది.

## అటవీ సంరక్షణ సవరణ నియమాలను రద్దు చేయాలి



**గుండాల, అక్టోబరు 12 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన అటవీ సంరక్షణ సవరన నియామకాలను తీసుకొచ్చిందని తక్షణమే రద్దు చేయాలని బుధవారం మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. న్యూడెమొక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం అటవీ సంరక్షణ సవరణ నియామకాలు అమలైతే దేశంలోని 40 కోట్ల మంది ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుంతుందన్నారు. పోరాటాలతో సాదించుకున్న పీసా, 5వ, 6వ షెడ్యూల్డ్ నీరుగారి పోతాయన్నారు. కేంద్రం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 14న మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు, కుల సంఘాలకతీతంగా పెద్దఎత్తున కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసం కృష్ణ, వెంకన్న, వెంకటేశ్వర్లు, భద్రయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వేను పరిశీలించిన కలెక్టర్



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండల పరిధిలో పోడు భూముల సర్వేలు చేస్తున్న అధికారుల పనితీరును జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీఫ్ బుధవారం పరిశీలించారు. తమకు సాగులో ఉన్న పోడు భూములను దగ్గరుండి సర్వే చేయించుకోవాలని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా ఆడవులను నరకరాదని కలెక్టర్ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోడ సరిత, బోడ నిరోషమంగీలాల్, తహాశీల్దార్ కె.వి శ్రీనివాసరావు,యంపీడీవో బాలరాజు, యంపీవో గాంధీ,పంచాయతీ కార్యదర్శులు,ఫారెస్టు అధికారుల,ఆటవిహక్కుల కమిటీ చైర్మన్, వార్డు సభ్యులు, రైతులు, ఉన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన న్యాయమూర్తి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఇల్లెందు సీనియర్ సివిల్ జడ్జ్ ముఖేష్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినులకు పెట్టే భోజనాలను, వంటశాలను, పరిసర ప్రాంతాలను పరిశీలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇల్లెందు కోర్టు బార్ ప్రెసిడెంట్ మహేష్, సీనియర్ న్యాయవాది బాలకృష్ణ, సువర్ణపాక సత్యనారాయణ, భూక్య రవికుమార్‌నాయక్, ఉమామహేశ్వరరావు, కీర్తికార్తి, వరాల నరసింహారావు, ఉపాధ్యాయుడు గుమ్మడి సమ్మయ్య, ప్రధానోపాధ్యాయుడు, ఆశ్రమ పాఠశాల వార్డెన్‌లు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా భూములు సర్వే నిర్వహించాలి

దమ్మపేట, అక్టోబర్ 12 ప్రభావార్త:

ఎలాంటి షరతులు లేకుండా మండలంలో పోడు భూముల సర్వే నిర్వహించి సాగుదారులకు న్యాయం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు భూముల సర్వేలో జరుగుతున్న కొన్ని లోపాలను పరిష్కరించాలని కోరారు. సర్వే నిర్వహించిన వెంటనే సాగు దారులకు సర్వే నిర్వహించినట్లుగా రశీదులు ఇవ్వాలని అన్నారు. కొన్ని ప్రాంతాలలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు ఎఫ్ఆర్సి కమిటీలో ఉండటం వలన ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లిస్తేనే సర్వే నిర్వహిస్తామని అంటున్నారని వాపోయారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కావున షరతులు లేకుండా భూములు సర్వేచేసి



పోడు సాగుదారులకు సర్వేనిర్వహించినట్లు రశీదులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము, డివిజన్ నాయకురాలు దుర్గమ్మ, ఎఐకెఎంఎస్ మండల కార్యదర్శి ఊకే అప్పారావు, బండి ఆదినారాయణ, కుంజా కాంతారావు, కోంద్రు లక్ష్మి, చాప ముత్యాలరావు, వాడె శ్రీను, కాక రాజు, సంజీవరావు, తాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్టిఫైడ్ రైస్‌లో మంచి పోషకాలు:ఎంపిపి

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

ఫోర్టిఫైడ్ రైస్‌లో మంచి పోషకాలు కలిగి ఉన్నాయని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోనేటిబజార్‌లో గల రేషన్ దుకాణం వద్ద నిర్వహించిన ఆహార దినోత్సవ కార్యక్రమంలో ఎంపిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల ఆరోగ్యదృష్టిలో ఉంచుకొని వారికి బలమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో మన రేషన్ దుకాణాల్లో ప్రతీనెల ఇచ్చే బియ్యంలో ఫోర్టిఫైడ్ అనే రకానికి



చెందిన రైస్‌ను ప్రతీ 100 కేజీలకు 1కేజీ చొప్పున ఫోర్టిఫైడ్ రైస్ కలపడం జరుగుతుందని వివరించారు.

ఈ రైస్‌లో మంచి పోషకాలు కలిగి ఉన్నాయని, వాటిలోని ఐరన్ రక్తహీనతతో పోరాడుతుందని, ఫోలిక్ యాసిడ్ పిండం అభివృద్ధి కోసం, రక్తం ఉత్పత్తికి సహాయ పడుతుందని, నాడి వ్యవస్థ యొక్క సాధారణ పనితీరుకోసం ఈ రైస్ చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ గురించి తెలియక చాలామంది ప్లాస్టిక్ బియ్యం అని భయ పడుతున్నారని అలా ఎవరూ భయపడకుండా ఈ ఒక్కరైస్‌ను తింటే మన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్టం రమ్య, డిటి సుచిత్ర, ఆర్ఐలు పద్మావతి, కృష్ణా, రేషన్ షాప్ డీలర్స్ పుల్లారావు, తేజ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆహార దినోత్సవంలో సివిల్ సప్లయ్ డీటీ

సత్తుపల్లి, అక్టోబర్ 12, ప్రభావార్త:

ప్రభుత్వం గ్రామాలలోని తెల్ల రేషన్ కార్డులపై ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారులు పట్టించకుండా వినియోగదారులు సధ్వినియోగం చే సుకునే విధంగా అధికారుల, రేషన్ డీలర్‌లు చొరవచూపాలని సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో తహస ల్దార్‌లు టి. శ్రీనివాసరావు, రమాదేవి, ముజాహిద్, ప్రసాద్‌లు కోరారు. బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా వవేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు తహసీల్దార్ కార్యాలయాలలో రేషన్ డీలర్లు, మిల్లర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలచే






సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సీడీ బియ్యం వ్యాపరస్థులకు, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కార్డు లబ్దిదారులకు ప్రభుత్వం వారు ఈ రేషన్ బియ్యంపై ఖర్చు పెడుతున్న వివరాలను, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ 2013 ఫిర్యాదుల విభాగం గురించి, ఆహార భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న వాటి గురించి, దేశమంతటా ఒకే కార్డు గురించి తదితర అంశాలపై ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ డీటీ సత్యనారాయ, తహసీల్దార్‌లు టి. శ్రీనివాసరావు, రమాదేవి,ముజాహిద్, ప్రసాద్‌లు వివరించారు.

# సంత నిధులు మింగేస్తుంది ఎవరో?

**- వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం- టెండర్లు వేయకపోవడం మర్మమేమిటో?**
**- నిద్రపోతున్న మున్సిపాలిటీ పాలకమండలి - నెలవారి సంత ఆదాయం ఎంత?**

## - సంతలో సౌకర్యాలు నిల్

తొర్రూరు, ప్రభాతవార్త:

ప్రభుత్వ జీవో ప్రకారం ఏ ప్రాంతంలోనైనా సంత నిర్వహిస్తే ఖచ్చితమైన నిబంధనల ప్రకారం టెండర్ల ద్వారా సంతను కొనసాగిస్తారు. అయితే ఇక్కడ అలా కాదు. తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రమైన మున్సిపాలిటీ పరిధిలో సంత ఉన్నప్పటికీ టెండర్లు వేయకుండా గత ఆరు నెలల నుండి అధికారులు ప్రతి వారం నిర్వహించే సంత ద్వారా వచ్చే ఆదాయం ఎంతో ప్రజలకు తెలియపర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. పాలకమండలి కూడా నిర్లక్ష్యంగా ఉండడం వెనుక కారణమేమిటోనని అందులో కొంతమంది సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పేరుకే పాలకుర్తి నియోజకవర్గం పరిపాలన అంతా తొర్రూరు పట్టణం నుండే మంత్రి స్థాయి నుండి ఆర్డీవో స్థాయి వరకు కొనసాగిస్తున్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణంలో ఉన్న సంతను అభివృద్ధి చేయకుండా వారానికి వచ్చే నిధుల లెక్కను చూపకుండా నిర్లక్ష్యం చూపడమేమిటని సంతకొచ్చే బాధితులు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే సంతకు వచ్చే పశువులు కూడా ఉండలేని పరిస్థితి. త్రాగునీటి సౌకర్యంతో పాటు ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేయకుండా మున్సిపల్ అధికారులు మాత్రం నిబంధనలకు మించి ఒక్కొక్క పశువు మీద భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారు గానీ సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సంతలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సంతకొచ్చే బాధితులు కోరారు.

## కార్మిక సంఘం అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

మామునూర్ ప్రభాతవార్త:

తెలంగాణ భవణ నిర్మాణ రంగాల రార్మిక సంఘం సమావేశం జాల్లా అధ్యక్షుడు ఎండి సాదిక్ నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం అభివృద్ధి, కార్మికుల సంక్షేమ పధకాలు, సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించినట్లు, తెలిపారు. ఎంజాల మల్లేశం, బస్కె దశరంథం, తేలు సారంగపాణి, సారంగపాణి, పాల్గొన్నారు.




## పేస్కేల్ అమలుచేస్తూ జీవో విడుదలచేయాలి



దమ్మపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేస్తూ సంబంధిత జీవో వెంటనే విడుదల చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద పలు డిమాండ్‌ల సాధనకై విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి 80వ రోజుకు చేరుకోగా సమ్మె శిబిరంలో ప్రజాపంథా నాయకులు పాల్గొని వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా పాల్వంచ డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ ఇన్నిరోజులుగా విఆర్ఎలు సమ్మెచేస్తున్న చర్చలకు పిలవకపోవడం అన్యాయమన్నారు. సిఎం అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే పేస్కేల్ అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని, న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, ప్రమోషన్‌లు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఊకే అప్పారావు, బండి ఆదినారాయణ, వాడె శ్రీను, కాక రాజు, కుంజా కాంతారావు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రానికి పాలాభిషేకం



అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

పోడు సాగుదారుల ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నారం రాజశేఖర్ ఆధ్వరనయంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణి చేశారు. కెసిఆర్ పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వడం చాలా గొప్పవిషయమని అదేవిధంగా గిరిజనుల అభివృద్ధి కోసం రిజర్వేషన్‌ల పెంపు తదితర పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

ధర్మసాగర్, ప్రభాతవార్త

ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ యువకుడి ప్రాణాలు బలిగొంది. బెట్టింగ్ గేమ్స్‌లో నగదును పెట్టి తీవ్రంగా నష్టపోవడం సదరు యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్నేహితుల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు నష్టపోయానని సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుల మందు తాగడంతో యువకుడు మృతి చెందాడు. ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్ కథనం ప్రకారం మండలంలోని మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన రామక్రిష్ణ (26) వ్యక్తి 6 నెలలుగా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెడుతూ ఉండేవాడు. స్నేహితుడి ప్రోద్బలంతో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు వ్యసనపరుడిగా మరిపోయిన రామకృష్ణ దాదాపు రూ. 10లక్షల దాకా నష్టపోయాడు. అప్పులు విపరీతంగా పెరిగిపోవడంతో రాంపూర్ శివారులోకి వెళ్లి సెల్ఫీ వీడియో తీసుకొని తన భాద చెప్పుకున్నాడు. దానిని తన ఫ్యామిలీకి పంపించి పురుగుల మందు తాగి సూసైడ్ చేసుకున్నాడు. బంధువులు హుటాహుటిన రాంపూర్‌కు చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న రామకృష్ణను అత్యవసర చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

# వేగవంతంగా జరుగుతున్న పోడుభూముల సర్వే

**-22 పంచాయతీలలో సర్వే ప్రారంభం**
**-6 టీముల ద్వారా నిర్వహణ**

*కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 12*

సింగరేణి మండలంలో పోడుభూముల సర్వే వేగవంతంగా జరుగుతుంది. గత నాలుగు రోజులుగా మండలంలోని 22 పంచాయతీలలో 33 హేబిటేషన్లలో అధికారులు క్షేత్రస్తాయిలో సర్వే నిర్వహిస్తున్నారు ఆరు టీములుగా ఏర్పడి పోడు సాగు చేస్తున్న భూములను పరిశీలిస్తూ సంబందిత రైతుల సమక్షంలో సరిహద్ధులకు అనుగుణంగా మ్యాప్ తయారుచేస్తున్నారు సింగరేణి మండలంలో పోడు సాగుదారులు 3009 పిర్యాదులు, వాటికి సింబందించి ఎంపిడివో చంద్రశేఖర్‌తోపాటు ఆరుటీములు పనిచేస్తున్నాయి. అటవీభూములపై ఆదారపడి



జీవనోపాధి కొనసాగిస్తున్న అటవీ నిర్వాసితులైన ఎస్‌టి తెగలు ఎవరైతే 13 డిసెంబర్ 2005నాటికి ముందు పోడు సాగుచేస్తున్న వారి భూములను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా గిరిజనేతరులు 75 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి హక్కులు కల్పించే క్రమంలో రాష్ట్రప్రభుత్వం జారి చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే చేపట్టారు. క్షేత్రస్తాయిలో ఏర్పాటుచేసిన టీంలలో పారెస్ట్ బీట్ ఆఫీసర్, కార్యదర్శితోపాటు పలువురు ఈ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి టీము కనీసం 20 దరఖాస్తులను పరిశీలించటంతోపాటు సర్వే చేసి అదే రోజు ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. పంచాయతీ యూనిట్‌గా ఆవాసాలలో గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను తీర్మానం ద్వారా ఆమోదం తెలిపి డివిజన్‌స్థాయికి పంపనున్నట్లు చెప్పారు. సర్వే విషయమై ఎంపిడివో చంద్రశేఖర్‌ను అడగ్గా సర్వే నిర్వహిస్తున్న సమయంలో కొందరు గిరిజనులు దరఖాస్తు చేసుకోగా వారికి సంబందించి కూడా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ప్రతి టీం ద్వారా 20 దరఖాస్తులను సర్వే చేయడంతోపాటు ఈ నెలాఖరు వరకు సర్వేను పూర్తిచేస్తామని తెలిపారు.

# సరిహద్దు లోపల రహదారి తొలగింపు

**-విధులకు ఆటంకం కలిగించారని ఇరువురిపై కేసు నమోదు-ఇరువురిపై బైండోవర్ కేసు నమోదు**

*కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 12*

కారేపల్లి పెద్ద చెరువుకు సంబందించి 432 సర్వే నెంబర్‌లో గల 182 ఎకరాలకు మంగళవారం సరిహద్దు ఏర్పాటు ప్రక్రియ నిర్వహించారు. అయితే సరిహద్దు ఏర్పాటుచేసిన భూమిలో వేసిన రహదారిని అదికారులు జెసిబి





ద్వారా కొంత మేర తొలగించారు. ఈ శిఖం భూమిలో సుమారు 25మందికి పైగా రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉండటంతో మా భూమిలో సర్వే చేయవద్దని అడ్డుకున్నారు అయితే వాంకుడోతు సురేష్, వాంకుడోతు రవి అనే రైతులు తమ పట్టా భూమిలో స్తంబాలు వేయవద్దని పాసుపుస్తకాలు ఉన్నాయని తెలిపారు అయితే అధికారులు సర్వే చేస్తున్నపుడు విధులను అడ్డుకోవడంతోపాటు సరిహద్దులకు వేసిన స్తంభాలను తొలగించారనే ఆరోపణలతో ఇరువురిపై పోలీసు కేసు నమోదు చేసి బుధవారం మండల తాహశీల్దార్ కోట రవికుమార్ ఎదుట బైండోవర్ చేసారు. అయితే శిఖం భూముల్లో కొందరు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రెవిన్యూ శాఖ అధికారులు ఎలా జారీచేసారనే చర్చ కొనసాగుతుంది. సింగరేణి పెద్ద చెరువు సర్వే నెంబర్ 432 కింద 182



ఎకరాలుగా గుర్తించి సరిహద్దులు ఏర్పాటుచేయగా వేరే సర్వే నెంబర్‌తో రైతులకు ఎలా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారో అర్ధంకాని విషయంగా మారింది.

# వైరాలో పెసలు కొనుగోలు కేంద్రం ప్రారంభం

*వైరా,అక్టోబర్12,ప్రభాతవార్త:*

వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు నాఫెడ్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పెసలు కొనుగోలు కేంద్రాన్ని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో రైతు పక్షపాతి అయిన ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో రైతు పండించిన ప్రతి పంటను, ప్రతి గింజకు మద్దతు ధరకు కొంటామని, అలాగే రైతులకు మేలు కలిగే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజేశారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా రైతు సంఘం సభ్యులు మచ్చా నర్సింహారావు, జిల్లా నాయకఉలు రాయల పుల్లయ్య, మచ్చా బుజ్జి, మాజీ మార్కెట్ చైర్మన్, జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య, కొణిజర్ల మండల నాయకులు గడ్డపనేని రామారావు, పొట్లపల్లి జీడయ్య, కె.రావు, వైరా పట్టణ నాయకులు ఏదునూరి శ్రీను, ఫణితి సైదులు, మరికంటి శివ, లక్ష్మయ్య, వివిధ గ్రామాల రైతులు, మార్కెట్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పట్ల నిర్లక్ష్యం వద్దు

**మున్సిపాలిటీలో తెల్లవారుజామున పర్యటించిన చైర్మన్ జైపాల్**

*వైరా,అక్టోబర్12,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాల్ చైర్మన్ జైపాల్ పారిశుద్ధ్య కార్మికుల పని పర్యవేక్షణను పరిశీలించేందుకు తెల్లవారుజామున 5గంటలకు మున్సిపాలిటీలో పలు వార్డుల్లో తిరుగుతూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడ పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని ఆయన సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులు వారికి కేటాయించిన ప్రాంతంలోని పారిశుద్ధ్య పనులను పూర్తి చేయాలని, ప్రజల నుండి ఎలాంటి పారిశుద్ధ్య సమస్యలపై ఫిర్యాదులు రావద్దని ఆయన తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మీ అందరికీ ఎప్పుడు ప్రతి పనిలోను అండగా ఉంటానని మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జైపాల్ అన్నారు.




## సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

*కారేపల్లి, ప్రబాతవార్త, అక్టోబర్ 12*

ఆసరా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే దివ్యాంగులు సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకుని ధృవీకరణ పత్రాలను పొందాలని ఎంపిడివో చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో మాట్లాడుతూ డిసెంబర్ 27వరకు సదరం క్యాంపు నిర్వహించటం జరుగుతుందని ఆన్‌లైన్‌లో ముందస్తుగా నమోదు చేసుకుని ధృవీకరణ పత్రాలు పొందాలన్నారు. అక్టోబర్ 12, 18, 26, నవంబర్ 1,9, 15,22, 29, డిసెంబర్ 6, 13, 20,27 తేదీలలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా తేదీలలో దివ్యాంగులు స్లాటు బుక్‌చేసుకుని ధృవీకరణ పత్రం పొందాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ధిక సాయం



*వైరా,అక్టోబర్12,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాటూరుపేటకు చెందిన యామాల పరమేశ్వరరావుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలను అందించారు. పక్షవాతంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్ధిక సాయం అందించామని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. చేపలు పడుతూ జీవనం సాగిస్తున్న కుటుంబానికి గతంలో రూ.15వేలు అందించామని, వైద్యఖర్చుల నిమిత్తం అందించామని ఎటువంటి ఆధారం లేని కుటుంబాన్ని ఆదుకోవడం కోసం క్లబ్ ముందకు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, లయన్స్ సభ్యులు మిట్టపల్లి నాగి, పోలా శ్రీనివాసరావు, చెరుకూరి శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మచ్చా రామారావు, అబ్బూరి రమేష్, చక్రవర్తి పాల్గొన్నారు.

## స్వరాజ్యమ్మకు ఎమ్మెల్యే నివాళి



*వైరా,అక్టోబర్12,ప్రభాతవార్త:*

ధూళిపాళ్ళ స్వరాజ్యమ్మ దశదిన కార్యక్రమంలో శాసనసభ్యులు రాములునాయక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, జెడ్పిటిసి కోఆప్షన్ సభ్యులు రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి నాగి, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు,జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, బాణాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి

**- చెన్నూరు సొసైటి రైతులకు రూ. 62.70 లక్షల ఋణాలు**

**- సొసైటి అధ్యక్షుడు పాలెపు రామారావు**

*కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని చెన్నూరు సొసైటి అధ్యక్షుడు పాలెపు రామారావు అన్నారు. బుధవారం చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటి పరిధిలోని 164 మంది రైతులకు మంజూరైన రూ. 62.70 లక్షల రూపాయల నగదును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో నాటి పాలకులు సొసైటీలను నిర్వీర్యం చేసి రైతులను అప్పుల పాలు చేశారని ఆరోపించారు. కానీ నేడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర రైతులకు రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్, విత్తనాలు, ఎరువులను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కేసీఆర్ ఇచ్చే ప్రోత్సాహంతో దేశంలో మరే రాష్ట్రంలో



కూడా ఆయా ప్రభుత్వాలు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. చెన్నూరు సొసైటి పరిధిలో గల 2600 మంది సభ్యులతో సంవత్సరానికి రూ. 10 కోట్ల టర్నోవర్‌తో సొసైటి రైతులకు అండగా ఉందని తెలిపారు. ఇప్పటికే రూ. 25 వేల లోపు వ్యవసాయ ఋణాలు మాఫీ అయిన రైతులకు రూ. 12 లక్షల రూపాయలు కూడా త్వరలోనే ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దేవరపల్లి మురళి, రైతులు మోటమర్రి శ్రీను, శీలం ప్రసాద్‌రెడ్డి, కొడిశాల సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# రాములుకు ఎమ్మెల్యే సండ్ర నివాళి



*పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెనుబల్లి తూర్పు బజార్ నందు బుధవారం జరిగిన వంగా రాములు దశ దిన కర్మ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై వంగా రాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కనగాల వెంకట్రావు, సీడీసీ చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 17న జరిగే ఎంపీ పార్ధసారథిరెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

*సత్తుపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*

ఈనెల 17న నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఈనెల 17న జరిగే రాజ్య సభ సభ్యులు, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, టీటీడీ పాకల మండలి సభ్యులు డా. బండి పార్ధసార్ధిరెడ్డి ఎంపీ పధవి స్వీకరించి తొలిసారిగా నియోజకవర్గ వర్గానికి కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. వేంసూరు మండలం, వెంకటాపురం గ్రామంలో టీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి అద్యక్షతన

బుధవారం మండల కార్యకర్తలు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గ ముద్దు బిడ్డ వేంసూరు మండలం, కందుకూరు



గ్రామానికి చెందిన బండి పార్ధ సారథిరెడ్డికి మరియు ఖమ్మం గ్రానైట్ అధినేత వద్ది రాజు రవి చంద్రలకు ఎంపీ పధవులను ఇవ్వడం జరిగింది. వీరిద్దరికీ 17వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లో పెద్ద ఎత్తున జన సమీకరణతో వారికి స్వాగతం పలికి అనంతరం ఊరేగింపుగాభారీ బహిరంగ సభ వేధికైన ప్రభుత్వ జేవీఆర్ డిగ్రీ కళశాల వద్దకు తీసుకురావాడనికి మండలం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున రావాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఒకే జిల్లాలో ఇద్దరు వ్యక్తులకు రాజ్య సభ పధవులను ఇచ్చినందుకు ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై సీఎం కేసీఆర్‌కు



కృతజ్ఞతా భావాని తెలియజేయాలని ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, సత్తుపల్లి, వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, పాల వెంకటరెడ్డి, ఎ ంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, టీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు.

# ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌కు ప్రేమ్‌సాయి ఎంపిక

*పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

డిసెంబర్ నెల 2 నుండి 4వ తేదీ వరకు కౌవ్‌లాలంపూర్, మలేషియాలో నిర్వహించే 7వ కెఎల్ మేయర్‌కప్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2022కు అండర్–14 విభాగం నుండి ఖటా, స్పారింగ్ విభాగంలో మండల పరిధిలోని లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థి బి. ప్రేమ్‌సాయి నాయక్ ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్‌సాయి నాయక్‌ను స్కూల్ ప్రిన్సిపాల్‌తో పాటు కరాటే మాస్టర్ ఈ. శ్రీకాంత్ అభినందించారు. మెడల్ సాధించి, మన దేశానికి, రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అమరవరపు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ప ట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు అమవరపు కృష్ణారావు తండ్రి, కౌన్సిలర్ విజయలక్ష్మి మామగారు పుల్లారావు ఇటీవల మృతి చెందారు. ఎ మ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం వారి స్వగృహానికి వెళ్లి కృష్ణారావు దంపతులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ బండి నిరంజన్‌రెడ్డి మరియు హనుమాన్ నగర్‌లో చింతల మహాలక్ష్మి కుటుంబాలను ఎమ్మెల్యే సండ్ర పరామర్శించి సానుభూతిని తెలిపారు. సండ్ర వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, కౌన్సిలర్‌లు గ్రాండ్ మౌలాలీ, షేక్. చాంద్‌పాషా, మహ్మద్ అనీషా అబ్దుల్లా, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యాగంటి శ్రీను,పట్టణ కార్యదర్శి మల్లూరు అంకం రాజు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు దళితబంధు వర్తింపచేయండి



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 12*

పత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలంలో జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్న వారికి దళితబంధు వర్తింపచేయాలని సత్తుపల్లి శాసనసబ్యులు సండ్ర వెంకటవీరయ్యకు దళిత జర్నలిస్టులు వినతిపత్రం అందజేసారు. బుదవారం స్తానిక సొసైటీ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశానికి ఎంఎల్ఏ హాజరయ్యారు. ఈ సందర్బంగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి దళితబందు వర్తింపచేయాలని వినతిలో పేర్కొన్నారు దీనికి స్పందించిన ఎంఎల్ఏ సండ్ర ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి తగు నా ్యయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రఘునాథబంజర్‌లో ఉచిత పశువైద్య శిబిరం



*కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రఘునాథబంజర్ గ్రామంలోని పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కుక్క అంజారావు బుధవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 38 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స 9 పశువులకు జనరల్ చికిత్స, 38 దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పశువైద్యాధికారి డాక్టర్ కె. మమత మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా తెల్ల పశువులకు ఒంటి మీద దద్దుర్లు వచ్చినట్లయితే దగ్గర్లో ఉన్న పశువైద్య సిబ్బందిని గాని, గోపాలమిత్రలకు గాని తెలియజేయాలని సూచించారు. లంపి స్కిన్ (ఎల్ఎస్‌డి) అనే వ్యాధి నివారణకు గాను మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న తెల్లపశువులకు పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు టీకాలు వేయడం జరుగుతుందని, రైతులు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాధాకృష్ణ, రామకృష్ణ, రమేష్, గోపాలమిత్ర, సూపర్‌వైజర్ టి. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, గోపాలమిత్రలు, వెంకటేశ్వర్లు, విజయకుమార్, అప్పారావు, వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# ఎంపిల పర్యటనను విజయవంతం చేయండి : సండ్ర

*తల్లాడ, ప్రబాతవార్త, అక్టోబర్ 12*

ఈనెల 17న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , పార్ధసారధి రెడ్డి పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య విజ్ఞప్తి చేసారు. సొసైటీ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిదులు, నాయకులు,కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యసభ సబ్యులుగా ఎన్నికై తొలిసారిగా సత్తుపల్లి నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్బంగా స్వాగతం పలికే కార్యక్రమంలో ప్రజలంతా బాగస్వామ్యం కావాలని కోరారు. కార ్యక్రమం అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాఘవ తెరాస పార్టీ సబ్యత ్వ నమోదు ఉండటంతో బీమా కింద రూ. 2లక్షలు మంజూరి కాగా చెక్కును ఎంఎల్ఏ ఆ కుటుంబసభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు



ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్దారంలో వ్య.కా.స విస్తృతంగా ప్రచారం

*నేలకొండపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:*

డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మం నగరం నందు జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహసభలు విజయవంతం చేయాలని కోరుతూ ఎమండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు బుధవారం బుద్దారం గ్రామం నందు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తుతంగా ప్రఛారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి మాట్లాడుతూ కష్టజీవులకు అండగా ఉండే వ్యవసాయ కార్మిక సంఘం మహసభల జయప్రదం కోసం ప్రజల నుంచి విశేషంగా ఆదరణ లభిస్తోందని ఆయన చెప్పారు. వ్యవసాయ కార్మికుల సహకారంతో సంఘాన్ని బలోపేతం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు,



సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, సిరికొండ ఉమామహేశ్వరి, ఎరదేశి నర్సింహారావు, పోతనబోయిన పెరుమాళ్ళు, షేక్.మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

## పాలసీదారుల ,ఏజెంట్ల సమస్యలను వెంటనే షరిష్కరించాలి

**- లియాఫీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వై.వి. కృష్ణారావు**

*మహబూబాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*

గత కొన్ని రోజులుగా జీవిత భీమా సంస్థలో పాలసీదారుల మరియు ఏజెంట్ల సమస్యలను వెంటనే షరిష్కరించాలని లియాఫీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వై.వి. కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎల్ఐసి కార్యాలయం ముందు బ్రాంచ్ అధ్యక్షులు బానోత్ రామచంద్ర అధ్యక్షతన (రెస్ట్ డే) ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ ధర్నాలో వై.వి. కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ 1956లో ఎల్ఐసి స్థాపించబడిందని ఆనాటి నుండి ఈ నాటి వరకు ఏజెంట్ల ద్వారా పాలసీదారులను చేర్పిస్తూ దేశవ్యాప్తంగా ముందడుగు వేస్తూ కొన్ని లక్షల పాలసీలను కట్టించి ఈ సంస్థకే ఉన్నతమైన మంచి పేరును తీసుకువచ్చారన్నారు. ఏజెంట్ల వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. డివిజన్ కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ 5 సం॥లు లాప్స్ అయిన పాలసీలను మరల పునరుద్ధ రించాలని అదే విధంగా పాలసీదారులకు బోన స్‌లను పెంచాలన్నారు. ఈ కార్యక్ర మంలో లియాఫీ డివిజనల్ వైస్ ప్రెసిడె ంట్ వెంకట నారాయణ, లియాఫీ సీని యర్ ఏజెంట్లు చౌడవరపు విద్యాసాగర్, యర్నం శ్రీరాములు, ముత్యం వెంకటేశ్వర్లు, కొండబత్తుల ఈశ్వర్ కుమార్, వెంకట రమణారెడ్డి, రావిరాల పురుషోత్తం, మదార్, శ్రీనివాస్, నారాయణ, నర్సింహారావు, రాజవర్ధన్ రెడ్డి, పాశం శ్రీనివాస్, జమీల్, ఐలయ్య, శ్రీనివాస్, కృష్ణమూర్తి, బస్వ శ్రీనివాస్, రబ్బాని, ఖలీం, జె.వి. రమణ, వెంకన్న, ఎ.బి.బి. చారి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో పులిహోర ప్రసాదం వితరణ

*గార్ల, అక్టోబర్12 ప్రభాతవార్త:*

ఏడుకొండలవాడు స్వయానా వేటమార్గనా వచ్చి గార్ల మండల మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగార ంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి ఆలయం ఆవరణంలో మండల ఆర్యవైశ్యసంఘం ఆద్వర్యంలో 1క్వింటా పులిహోర ప్రసాదంను పంపిణి చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వరోజు తదియ బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవె ంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తెప్పోత్సవంను తిలకించడానికి వచ్చిన భక్తుల కోసం ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన పులిహోర ప్రసాద పంపిణి కార్యక్రమంలో ఎస్సై బాణోత్ వెంకన్న ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం మండల అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ, కార్యదర్శి పుల్లఖండం కనకశేఖరం, కోశాధికారి కొదుమూరి రాకేష్, సభ్యులు పుల్లఖండం రమేష



బాబు, పుల్లఖండం రాంబాబు, పుల్లఖండం వేణుగోపాల్, వేమిశెట్టి శ్రీనివా సరావు, చందా మీనేశ్వరరావు, మిట్టపల్లి కామేశ్వరరావు, సోమాశ్రీకాంత్, చారుగండ్ల రవికుమార్, యడమకంటి సాయి, కార్తిక్ బ్రదర్స్, అత్తులూరి రమాదేవి, వేమిశెట్టి కవిత, పబ్బిశెట్టి తరంగిణి, పుల్లఖండం కవిత, తదితరులున్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

*మరిపెడ, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పౌరసరఫరాల కేంద్రం వద్ద 24వ జాతీయ మహాసభలకు సంబంధించిన గోడ ప త్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 18 వరకు విజయవాడలో సిపిఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నందున మహబూబాబాద్ జిల్లా నుండి ప్రత్యేక రైలును ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకతీతంగా అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద



ఎత్తున జాతీయ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, కర్ణం రాజన్న, అబ్దుల్ రషీద్, యాకయ్య, అంజి, భద్రయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బాలుని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన 100

*తొర్రూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:*

గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి చదువుకోసం పాఠశాలకు బయలుదేరిన బాలుడు ఖమ్మం జిల్లా ప్రాంతానికి చెందిన భాషబోయిన కుషల్ రాజా అనే విద్యార్థి తిరిగి ఇంటికి రాకుం డా సైకిల్‌పైనే ఖమ్మం నుండి తొర్రూరు పట్టణాకి సుమారు 65 కిలోమీటర్లు రాగా మాటేడు గ్రామ శివారు ప్రాంతానికి చేరుకోగానే చీకటి పడడంతో భయాందోళనకు గురవుతున్న క్రమంలో గ్రామా నికి చెందిన కొంతమంది ఆ బాలుడుని చూసి 100కి సమాచారం ఇవ్వగా వెంటనే బ్లూ కోల్డ్ పోలీస్ సిబ్బంది రాజు అక్కడికి చేరుకొని బాలుడి సమాచారం తెలుసుకొని తల్లిదండ్రులకు తెలియ పరచారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాలుని తల్లిదండ్రులకు ఎస్సై పిల్లల రాజు



అప్పచెప్పారు. దీంతో తల్లిదండ్రులు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ప్రభాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.




## చీడపీడల నివారణ కోసం సస్యరక్షణ చర్యలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:*

వరి పంటలో చీడపీడల నివారణ కోసం రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచందర్ వెల్లడించారు. బుధవారం చెరువుమాధారం గ్రామం నందు వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పంట దశను బట్టి కొన్ని రకాల చీడపీడలు సమస్యాత్మకం అవుతున్నందున రైతులు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను గురించి ఆయన వివరించారు. ప్రస్తుతం వరి పంటలో మానిపండు తెగులు, అగ్గితెగులు, మెడవిరుపు తెగులు, గరిక నల్లమచ్చ తెగులు ఆశించి నష్టాన్ని కల్గిస్తున్నాయని ఏడిఏ ఎస్.విజయచందర్ చెప్పారు. ఈ వరి పంట తెగుళ్ళ నివారణ కోసం ఏయే మందులు పిచికారీ చేయాలో ఆయన రైతులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఇవో శిరీష, రైతులు రాగం విజయకుమార్, చౌడం పుల్లయ్య, పాలకుర్తి తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌దార్లకు బకాయిలకు సంబంధం లేకుండా పెన్షన్లు ఇవ్వాలి



*తిరుమలాయపాలెం,అక్టోబర్ 12, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతినెల వృద్దులకు వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు అందిస్తున్న ఆసరా పెన్షన్లు నెలవారి బానయంక్‌లలో జమ అవుతుండగా వివిధ కారణాలు చూపుతూ బ్యాంకు ఉద్యోగులు పెన్షన్ దార్ల అకౌంట్లను ఓల్ట్ పెట్టి పించన్ దారులను ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే బకాయిలను సంబంధం లేకుండా పెన్షన్ దారులకు పెన్షన్లు ఇవ్వాలని ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేకశ్వరరావు డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంకులో మేనేజర్ అన్వేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అన్వేష్ సానుకూలంగా స్పందించి పెన్షన్‌లు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా మేనేజర్ అన్వేష్ ప్రజాపంథా నాయకులతో మాట్లాడుతూ.... బ్యాంకులలో భూమిపై వ్యవసాయ రుణాలు తీసుకొని బ్యాంక్ వారికి తెలియకుండా భూములు అమ్ముతున్నారని, అలాంటి వారు బ్యాంకులో ఉన్న బకాయిలను చెల్లించి భూములను విక్రయించుకోవాలన్నారు. అదే విధంగా మొదట తండ్రి పేరు మీద ఉన్న భూమిపై తండ్రి అప్పును తీసుకొని ఆ తర్వాత తమ తమ కుమారులకు భూమి పంచినప్పుడు తండ్రిపై ఉన్న అప్పును తమ కుమారులకు పేరు మీద మార్చుకోవాలని మేనేజర్ సూచించారు. ఈ విషయాన్ని సంబంధిత రైతులకు తెలియజేస్తామని పార్టీ నాయకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి రేపాకుల శివలింగం, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు, బానోత్ శంకర్, మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

**- రెండు గంటలు ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అనిత రామచంద్రన్**

**కొత్తగూడెం, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**

ఈ నెల 16వ తేదీన జరిగే గ్రూప్1 ప్రిలిమినరీ రాత పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ డాక్టర్ బి.జానర్ధన్‌రెడ్డి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్, అసిస్టెంట్ లైజన్ అధికారులతో ఈ నెల 16న జరిగే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ... గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 3.8 లక్షల మంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకున్నారని, ఇప్పటి వరకు 2.43 లక్షల మంది హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని, అందులోని సూచనలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష అక్టోబర్ 16న ఉదయం 16న ఉదయం 10.30 గంటల నుంచి



మద్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, తొలిసారిగా బయోమెట్రిక్ హాజరు ఉంటుందని, అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, చీఫ్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ సంబురాలు

**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**

మన దేశంలో సమాచార హక్కు చట్టం ఆవిర్భవించిందని 17 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ పీవీ రామకృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. సమాచార హక్కు చట్టం చాలా శక్తివంతమైందని, ప్రజలు ఈ చట్టాన్ని ఉపయోగించుకొని కావాల్సిన సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు చట్టం కో ఆర్డినేషన్ కమిటీ సభ్యుడు జూలూరి రఘుమాచారీ, సమాచార హక్కు చట్టం ఉద్యమకారులు గుండపనేని సతీష్, రియాజ్, డీలర్లు, నాయబ్ తహసీల్దార్ లక్ష్మణ్, సీనియర్ సహాయకులు డి.వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, ఆర్ఐ కళావతి, సూర్యనారాయణ, సిరాజ్, అలేఖ్య, ఝూన్సీ, ప్రమీల, సునీత, నాగభూషనం, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తగు జాగ్రత్తలతో హాజరుకావాలి

**- కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**

గ్రూప్ 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తగు జాగ్రత్తలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. ముందుగా చేరుకోకపోవడం వల్ల పరీక్షాకేంద్రాలు తెలియక భయాందోళనకు గురయ్యే అవకాశం ఉందని, తద్వారా పరీక్ష రాసేందుకు ప్రశాంతత తగ్గిపోతుందని అన్నారు. ఉదయం 8.30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని, ఉదయం 10.15 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరరని అన్నారు. 10.15 గంటల తరువాత పరీక్షా కేంద్రం ప్రధాన గేటుకు తాళం వేయడం జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులకు కలెక్టరేట్‌లో 08744-241950 ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులు ఫోన్ చేసి సేమాచారం తెలుసుకోవాలని అన్నారు. ఎంతో కష్టపడి కలలు సాకారం



చేసుకునేందుకు అవకాశం వచ్చిందని, సకాలంలో చేరుకోకపోతే పడిన కష్టం మొత్తం వృదా అవుతుందని, కాబట్టి అభ్యర్థులు 8.30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 8851 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్ష రాసేందుకు 327 రూములను సిద్ధం చేసి అన్ని రూములను సీసీ టీవీల పర్యవేక్షణలో ఉంచినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 5600 మంది అభ్యర్థులు హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని అన్నారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... అన్ని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, 100 మీటర్ల దూరం వరకు అభ్యర్థులను తప్ప ఎవరినీ అనుమతించమని అన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్సు సెంటర్లు మూసివేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

# కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

**జూలూరుపాడు, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలపెంపునకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యాశాఖ జిల్లా సెక్టోరియల్ అధికారి సైదులు అన్నారు. మండలంలోని ఎంపీపీఎస్ జూలూరుపాడు పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఆకస్మికంగా గురువారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లాలో ఉన్న 965 ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమం అమలులో జరుగుతోందని,



దీనిపై ఇప్పటికే ఉపాధ్యాయులందరికీ కూడా తొలిమెట్టుపై శిక్షణను ఇచ్చి తరగతి గదుల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలో హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, స్వర్ణకుమారి, సమ్మిళిత విద్య రీసోర్స్ పర్సన్ జే.శ్రీను పాల్గొన్నారు.



## మండలాన్ని అభివృద్ధే నా ధ్యేయం: ఎమ్మెల్యే వనమా

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- నాసిరకం పనులపై గుత్తేదారు, ఏఈలపై ఆగ్రహం**


**సుజాతనగర్, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**



సుజాతనగర్ మండలాన్ని అనేక మౌలిక నదుపాయాలు కల్పించి అన్ని విధాలా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేపలగడ్డ గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, ఆరోగ్య ఉపకేంద్రం, సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్, ప్రహరీగోడలు, బేబీ టాయిలెట్స్, గొల్లగూడెం గ్రామంలో సీసీ రోడ్డు, దేగలమడుగు అంగన్‌వాడీ భవనాలు, మనర ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.1.69 కోట్లతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ సారధ్యంలో ప్రతీ పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి తీసుకొస్తూ ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. నాయకులగూడెం, దేగలమడుగు, వేపలగడ్డ, సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, గొల్లగూడెం, సింగభూపాలెం, సర్వారం, నరసింహాసాగర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. వేపలగడ్డ గ్రామంలో సుమారు రూ.16 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించారని, ప్రారంభోత్సవం నాటికి గోడలు పగుళ్లు ఏర్పడటంతో నన్నెందుకు ప్రారంభానికి పిలిచారని గుత్తేదారు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుత్తేదారును బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. ప్రభుత్వం ద్వారా చేపట్టే ప్రతీ పనిని నాణ్యతతో పూర్తి చేయాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, తెరాస మండల అధ్యక్షుడు లింగం పిచ్చిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, మండల వైద్యాధికారి రాకేష్, తెరాస మండల కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ, ఎంపీటీసీ పెద్దమళ్ల శోభారాణి, బత్తుల మానస, మూడ్ గణేష్, సర్పంచ్‌లు సీక కృష్ణవేణి, హేమకృష్ణ చైతన్య, హాతీరాం, పంచాయతీరాజ్, డీఈ సత్యనారాయణ, ఏఈ శివలాల్, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర ప్రసాద్, కృష్ణకుమారి, హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వేపలగడ్డతో పాటు సర్వారం పంచాయతీలోని గోపతండాను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని వేపలగడ్డ, గోపతండా గ్రామంలోని ప్రజలు వనమాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ఆయన స్టెప్పులేశారు.

## యూనిసెఫ్ ఆధ్వర్యంలో ద్వితీయ బాలసభ

**అశ్వాపురం, అక్టోబర్12, ప్రభాతవారం.**



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ ఫండ్(యూనిసెఫ్) ఆధ్వర్యంలో ద్వితీయ బాలసభను సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్, మండల వైద్యాధికారి మణికంఠరెడ్డి, పంచాయితీ కార్యదర్శి కృష్ణచైతన్య, ఇర్మా పరిశీలకులు రోష్నీ యాదవ్, ఈశ్వర్, ఎంపీఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, పలు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్డులు పాల్గొన్నారు.